# మనం

## కృష్ణా / గుంటూరు

### ఎన్‌టీఆర్ - బాపట్ల - పల్నాడు





మంగళవారం | 14 | ఏప్రిల్ | 2026 | పేజీలు: 11

## క్వాంటం రిఫరెన్స్ సెంటర్ ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన గుంటూరు కలెక్టర్



3 లో

11 లో

# యోగాతో ఆరోగ్యం మీ చేతుల్లో..






ప్రతి రోజూ ప్రతి ఇంటా ఒక గంట యోగాసనాలు

శారీరక, మానసిక ఆరోగ్యానికీ మంచి మార్గం

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




-పి.మీరాహుస్సేన్ ఖాన్
(విజయవాడ,మనం బ్యూరో )



2 లో

## ప్రజల వద్దకే కలెక్టర్..

పి.జి.ఆర్.ఎస్ కు 447 అర్జీలు

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

గుంటూరు జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ

## క్రికెట్ బెట్టింగ్‌లను అరికట్టాలి

స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృంధానికి సీపీ దిశానిర్దేశం



3 లో

## జలాధారతోనే భూగర్భజలాలు పెంపు




5 లో

అదనపు నీరు వృధాగా పోకూడదు

ప్రణాళికను సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

# ప్రజల వద్దకే కలెక్టర్



- పి.జి.ఆర్.ఎస్‌కు 447 అర్జీలు
- ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట
- గుంటూరు జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ

**గుంటూరు , ఏప్రిల్ 13 (మనం న్యూస్ ప్రతినిధి )**ః ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తున్నామని,వస్తున్న అర్జీలను న్యాయ బద్దంగా సత్వరమే పరిష్కారం చూపే విధంగా అధికారులకు సూచనలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సి.ఎం సాయి కాంత్ వర్మ తెలిపారు. జిల్లాలో పి.జి.ఆర్.ఎస్ కు మొత్తం 447 అర్జీలు అందాయి.అందులో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కు 189, పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయంలో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కు 178 అర్జీలు, గుంటూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో 5 అర్జీలు, తెనాలి రెవిన్యూ డివిజన్ పరిధిలో 23 అర్జీలు, గుంటూరు నగర పాలక సంస్థకు 44, మిగిలిన మున్సిపాలిటీల పరిధిలో 8 అర్జీలు అందాయి సోమవారం ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలోజాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలితో కలసి జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు.అర్జీదారులు పింఛన్లు, రేషన్ కార్డులు,గృహాలు మంజూరు చేయాలని, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ ఆర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ గంగ రాజు,లక్ష్మీ కుమారి, సి.ఆర్.డి.ఎ అధికారి డేవిడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు,వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం. పద్మావతి,ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ,డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి,ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్,ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు




**గుంటూరు నగరపాలక సంస్థ ఏప్రిల్ 13 (మనం న్యూస్ ప్రతినిధి)**ః వార్డ్ సచివాలయం పరిధిలో కార్యదర్శులు ప్రజలకు అంకిత భావంతో ప్రభుత్వ సేవలు అందించాలని, ఎవరైనా సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటున్నారని తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అర్జీలను తీసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్,ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయడం లేదని తమకు ఫిర్యాదులు అందుతున్నాయని,జిఎంసి పిఎంయు బృందం క్రాస్ చెకింగ్ లో అటువంటి వారిని గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సచివాలయం పరిధిలో కార్యదర్శులు తమ విధులు సమర్ధవంతంగా నిర్వహిస్తే ప్రజలుక్ పిజిఆర్ఎస్ కి రారన్నారు.27 సచివాలయం పరిధిలో చెత్త సేకరణపై అందిన ఫిర్యాదు మేరకు సంబందిత శానిటేషన్ కార్యదర్శికి షోకాజ్ నోటీసు ఇవ్వాలని సిఎంఓహెచ్ ని ఆదేశించారు.నోడల్ అధికారులు తమకు కేటాయించిన సచివాలయాల్లో కార్యదర్శుల పనితీరుపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని, ఎక్కడైనా లోపాలు గుర్తిస్తే చర్యలకు సిఫార్స్ చేయాలన్నారు.త్రాగునీటి సరఫరాపై అధిక దృష్టి సారించాలని, ఇప్పటికే పలుమార్లు చెప్పినా క్షేత్ర స్థాయిలో త్రాగునీటి శ్యాంపిల్స్ సేకరించి,సిఎంఎంఎస్ యాప్ లో నమోదు చేయకుండా ఉన్న కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఈ ని ఆదేశించారు.త్రాగునీటి సరఫరా సమయంలో ప్రధానంగా టెయిల్ ఎండ్ ప్రాంతాల్లో క్లోరిన్ తో పాటు అమ్మోనియా నైట్రేట్ పరీక్షలు కూడా చేయాలన్నారు. పొన్నూరు రోడ్ లోని ఏబీసి సెంటర్ లో మరో సెంటర్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని,రిజర్వాయర్లని ప్రతి నెల శుభ్రం చేసి,ప్రత్యేకంగా రిజిస్టర్ నిర్వహించాలని ఎస్ఈ ని ఆదేశించారు.ప్రతి అర్జీని నిర్దేశిత గడువు మేరకు పరిష్కారం చేయాలని, జీరో బియాండ్ ఎస్ఎల్ఏ నిర్వహించాలన్నారు .అర్జీలు రీ ఓపెన్ అయితే విభాగాధిపతులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 44 అర్జీలు అందాయని,వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 16, ఇంజినీరింగ్ విభాగం 15, రెవెన్యూ విభాగం 5,ప్రజారోగ్య విభాగం 7,ఉపా సెల్ విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయన్నారు. కార్యక్రమంలో, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎస్ఈ వెంకటేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఉపా సెల్ పిఓ సింహాచలం,మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయాలతోనే పొగాకు వాడకంలో తగ్గుదల

**గాంధీనగర్ ఏప్రిల్ 13 మనం న్యూస్:** లక్షిత ప్రజారోగ్య కార్యక్రమాలు, సాక్ష్యాధారిత నిబంధనలతో జతచేయబడితే అర్థవంతమైన ప్రజారోగ్య ఫలితాలను సాధించగలవని నిపుణులు నొక్కిచెబుతున్నారు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, 2025 జాతీయ యువత పొగాకు సర్వే ఎటువంటి వ్యాఖ్యానం లేకుండా ముడి డేటాను విడుదల చేసింది. దీని ప్రకారం అమెరికాలోని మధ్య, ఉన్నత పాఠశాల విద్యార్థులలో పొగాకు, నికోటిన్ వాడకం నిరంతరం తగ్గుతూ ఉందని వెల్లడైంది. ముఖ్యంగా, యువత వేపింగ్ రేట్లు వరుసగా మూడవ ఏడాది కూడా తగ్గాయని ఈ సమీక్ష ఫలితాలు తేటతెల్లం చేస్తున్నాయి. ఇది ఇటీవలి సమీక్షలలో గమనించిన తగ్గుదల ధోరణిని బలపరుస్తోంది. ఈ వార్షిక పాఠశాల ఆధారిత సర్వే, 6 నుంచి 12 తరగతుల విద్యార్థులలో పొగాకు వాడకం, వైఖరులు, పొగాకు అనుకూల, వ్యతిరేక సందేశాలకు గురికావడంపై జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించే డేటాను సేకరిస్తుంది. 2025 సర్వే ప్రకారం, ప్రజా ఆరోగ్యంలో తదుపరి ప్రధాన పురోగతిని సాధించాలంటే, ధూమపానం చేసే వయోజనులకు మనం మద్దతును వేగవంతం చేయాలి. వారికి మెరుగైన ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉండేలా, తద్వారా అంతిమంగా మెరుగైన ఫలితాలు లభించేలా మనం నిర్ధారించుకోవాలి.

# అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే సౌమ్య

**నందిగామ, ఎప్రిల్ 13 మనం న్యూస్**ః పట్టణంలోని రైతు బజార్ ఆవరణలో ఉన్న అన్న క్యాంటీన్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. ప్రజలతో ఆప్యాయ సంభాషణ ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల పరిశుభ్రత, త్రాగునీరు, భోజన సదుపాయాల నాణ్యతపై స్థానిక ప్రజల





అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. భోజనం కోసం వచ్చిన సామాన్యులను ఆప్యాయంగా పలకరిస్తూ, భోజనం రుచిని, నాణ్యతను ప్రశ్నించారు.

## సిబ్బంది పనితీరుపై పరిశీలన



రోజువారీ హాజరు పట్టికను పరిశీలించి సిబ్బంది పనితీరును సమీక్షించారు. అన్న క్యాంటీన్ నిర్వహణలో పారదర్శకత, ప్రజలకు అందించే సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆర్థిక సహాయం - ప్రజలతో భోజనం. ట్వింకిల్స్ విద్యా సంస్థల అధినేత వేమూరి శ్రీ హర్ష ,స్వప్న దంపతులు 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అన్న క్యాంటీన్కు అందజేయడం జరిగింది.అనంతరం తంగిరాల సౌమ్య ప్రజలతో కలిసి భోజనం చేస్తూ, అన్న క్యాంటీన్ లక్ష్యాన్ని మరింత బలపరిచారు.

# అయ్యప్ప సేవా సమితి చలివేంద్ర ప్రారంభం





- నందిగామలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతుల మీదుగా ప్రారంభం

**నందిగామ, ఏప్రిల్ 12, మనం న్యూస్**ః నందిగామ పట్టణం మెయిన్ సెంటర్లో సోమవారం నాడు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, గత 17 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా ప్రజాసేవలో కొనసాగుతున్న అయ్యప్ప సేవా సమితి సేవలు ప్రశంసనీయం అని కొనియాడారు. వేసవి కాలంలో ప్రజలకు చల్లని నీరు అందిస్తూ సమాజానికి ఉపశమనం కలిగించే ఈ చలివేంద్రం, సేవా సమితి వారి నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్,స్థానిక నాయకులు, సమితి సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొని చలివేంద్ర ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# క్వాంటం రిఫరెన్స్ సెంటర్ ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన గుంటూరు కలెక్టర్ సాయి కాంత్ వర్మ



గుంటూరు, ఏప్రియల్ 13 (మనంప్రతినిధి ): దేశంలోనే మొట్టమొదటి క్వాంటం రిఫరెన్స్ సెంటర్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ సోమవారం పరిశీలించారు. ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ వేదికగా ఈ కార్యక్రమాన్ని అమరావతి క్వాంటం వ్యాలీ సౌజన్యంతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ విక్రమ్ సారాభాయ్ బ్లాక్ లో క్వాంటమ్ హార్డ్ వేర్ టెస్ట్ బెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుంది. విక్రమ్ సారాభాయ్ బ్లాక్ లో క్వాంటం రిఫరెన్స్ సెంటర్ ప్రారంభోత్సవం అనంతరం ఎస్.ఆర్.ఎం ఆడిటోరియంలో జరిగే సభా కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఈ రెండు వేదికలనుకలెక్టర్ తనిఖీ చేశారు.



ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సతీష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వినాయక్, తెనాలి ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ,డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, మంగళగిరితహసీల్దార్ దినేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి సవిత



జగ్గయ్యపేట, ఏప్రిల్ 13 మనం న్యూస్: జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలం, వత్సవాయి గ్రామంలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలను రాష్ట్ర మంత్రి ఎస్. సవిత ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తో కలిసిఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో అందుతున్న విద్యా ప్రమాణాలు, హాస్టల్ వసతులు, భోజన నాణ్యత వంటి అంశాలను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి బోధన విధానం, ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించారు. హాస్టల్ను తనిఖీ చేసిన వారు ఆహార నాణ్యతను పరిశీలించడంతో పాటు విద్యార్థుల అభిప్రాయాలను నేరుగా తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్టోర్ రూమ్ను పరిశీలించిన మంత్రి సవిత నిల్వ సరుకుల నాణ్యతపై దృష్టి సారించి, వాటిని శుభ్రంగా మరియు క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం పాఠశాలకు సహకరించిన దాతలను శాలువాతో సత్కరించారు.మంత్రి సవిత మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలు పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య సాధనలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు డిజిటల్ విద్య, ఇంగ్లీష్ మీడియం బోధన, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ మంత్రి సరిత వత్సవాయి హాస్టల్ను సందర్శించడం ఆనందదాయకమని తెలిపారు. రాష్ట్రంలోని హాస్టళ్ల పరిస్థితిని పరిశీలించాలని మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు ఈ సందర్శనం జరిగిందన్నారు. హాస్టల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఇప్పటికే చర్యలు తీసుకున్నామని తెలిపారు. వాటర్ లీకేజీ సమస్యను పరిష్కరించేందుకు ఎన్ఆర్ఐ రాంబాబు గారి సహకారంతో షెడ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. త్వరలో ఫ్లోరింగ్ పనులు కూడా చేపడతామని తెలిపారు. హాస్టల్లో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం, విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడేందుకు ల్యాండ్ ఫోన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ. 8 లక్షలు మంజూరు చేస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో జగ్గయ్యపేట లేదా గండ్రాయి ప్రాంతంలో పది ఎకరాల స్థలంలో ప్లేగ్రౌండ్తో కూడిన సమగ్ర పాఠశాల నిర్మాణం చేపడతామని తెలిపారు. విద్యార్థులు తమ సమస్యలు, సూచనలు మంత్రిదృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పాఠశాల సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# క్రికెట్ బెట్టింగ్‌లను అరికట్టాలి



## స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృంధానికి సీపీ దిశానిర్ధేశం

విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 13 (మనం న్యూస్): ఐపీల్ సీజన్ నేపథ్యంలో. జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే సహించేధి లేదు. బెట్టింగ్ లకు పాల్పడే వారిపై సాంకేతికతను వినియోగించుకుని పటిష్టమైన నిఘా ఉంచాలి.వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి.ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ ద్వారా జరుగుతున్న బెట్టింగ్ కార్యకలాపాలు యువతను తప్పుదారి పట్టిస్తున్నారని, బెట్టింగ్ ఊబిలో కూరుకుపోయిన వ్యక్తులు దానిలో నుండి బయటపడలేక తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై తన వ్యక్తిగత జీవితా పైన నే కాకుండా, మొత్తం కుటుంబం పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, సమాజంలో ఇటువంటి నేరాలను నియంత్రించడానికి నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు సైబర్ క్రైమ్ డి.సి.పి. కృష్ణ ప్రసన్న ఆద్వర్యంలో నలుగురు ఏ.సి.పి.తో ఒక స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసిన విషయం విధితమే.ఈ నేపధ్యంలో పోలీసు కమిషనర్ వారి కార్యలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు నగర పోలీసు కమిషనర్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందానికి బెట్టింగ్ కార్యకలాపాల నియంత్రణపై దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతు బెట్టింగ్ లకు పాల్పడుతున్న వారిపై హైటెక్ నిఘా ఏర్పాటు చేసి, బెట్టింగ్ నెట్వర్క్లపై అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ డిజిటల్ వార్ చేయాలని, ఆన్లైన్ బెట్టింగ్ యాప్లు, వెబ్సైట్లు, డార్క్ వెబ్ కార్యకలాపాలపై నిరంతరం పటిష్టమైన నిఘా ఉంచుతూ, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్ఫార్మ్లలో బెట్టింగ్ ప్రచారాలను ట్రాక్ చేయాలని, ఈ విశ్లేషణలతో పాటు ఎప్పటికప్పుడు సిబ్బందితో గ్రౌండ్ లెవెల్ సమాచారాన్ని సేకరించి వాటిపై నిఘా ఏర్పాటు చేసి నింధితులను అరెస్టు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని దిశా నిర్ధేశం చేసినారు.మీ పరిసరాల్లో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు గమనించినా, ఆన్లైన్ ద్వారా జరిగినా వెంటనే డైల్ 100/112 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయాలి



## మద్దతు ధరకు కొనుగోలు చేయాలని వినతి పత్రాలు అందజేత

తాడేపల్లి, ఏప్రిల్ 13, మనం న్యూస్: మొక్కజొన్న రైతులను ఆదుకునేందుకు, గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు మొక్కజొన్న పంటను రైతుల వద్ద నుండి, కొనుగోలు చేయాలని ఎం.టి.ఎం.సి పరిధిలోని తాడేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ యం రిజ్వాన్, మండల వ్యవసాయ అధికారిని పి శిరీష కు రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోమవారం వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మొక్కజొన్న పంట చేతికొచ్చి, రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేట్ వ్యాపారస్తులకు క్వింటా మొక్కజొన్న 1600 నుండి 1700 రూపాయలకు అమ్ముకునే పరిస్థితి దాపురించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర 2400 రూపాయలకు వెంటనే కొనుగోలు కేంద్రాల ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని రైతు, కౌలు రైతు నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికే ఒక్కో రైతు క్వింటాకు 800 రూపాయలు నష్టపోతున్నారని, మొక్కజొన్న రేతులు అప్పుల ఊబిలో కూరుకు పోకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, ఆంధ్రప్రదేశ్ రైతు, కౌలు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, రైతు సంఘం మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, కొల్లూరు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎండలతీవ్రతతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు


వీరులపాడు, ఏప్రిల్ 13, మనం న్యూస్ః మండలం పరిధిలోని స్కూల్స్ కీ ఒక్కా పూట నిర్వస్తున్నారు... దానిలో భాగం గా 12.30 కీ స్కూల్స్ నుంచి విద్యార్థులు ఇళ్లకు చేరుకునే సరికి 1 గంట మరియు 2 గంటలు అవుతుంది, ఆ సమయంలో ఎండలు మరి త్రివా రూపం దళ్ళూతున్నవి, విద్యార్థులు యండలకు చాలా ఇబ్బంది పడుతున్నారు, కావున అధికారులు దీనిపైన ద్రుష్టి పెట్టి స్కూల్ టైమింగ్ మార్చవలసిందిగా మెజారిటీ తల్లి తడరులు అభిప్రాయపడుచున్నారు.

## కౌలు రైతులకు అండగా ఉంటాం




ఉయ్యూరు ఏప్రియల్ 13 (మనం న్యూస్)ః కౌలు రైతులందరూ ఐక్యమై, తమ పోరాటాల ద్వారా మాత్రమే మొండి ప్రభుత్వాలను దారిలోకి తీసుకు రాగలుగుతామని, ఆ రకంగా కౌలు రైతుల సంఘం కృష్ణా జిల్లా మహాసభలు దోహదపడాలని, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు అన్నారు. కృష్ణాజిల్లా 4 వ మహాసభలు ఉయ్యూరులో జరిగిన సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వాలు మారుతున్నా, కౌలు రైతుల జీవితాలలో మార్పు లేదని, మార్పు రావాలంటే కౌలు రైతుల అనుకూల ప్రభుత్వాలు రావాలని, దానికోసం కౌలు రైతులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం కౌలు కార్డు కోసం భూ యజమాని సంతకం నిబంధన పెట్టింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దానిని వ్యతిరేకిస్తూ విమర్శలు చేసిన నాయకులే, అధికారంలోకి వచ్చిన తర్వాత నోరు మెదపడం లేదని అన్నారు. కౌలు రైతులను పట్టించుకోని ప్రభుత్వాలు ఎంతో కాలం నిలబడవని, ప్రభుత్వాలను కూల్చివేసే శక్తి కౌలు రైతులకు ఉందని, చరిత్ర దాని రుజువు చేసిందని, చరిత్ర పునరావృతం కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆయన విమర్శించారు. అనంతరం 27 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా టీవీ లక్ష్మణ స్వామి, కార్యదర్శిగా పంచకర్ల రంగారావు, కోశాధికారిగా ఎం సురేష్ బాబు, ఉపాధ్యక్షులుగా మేడంకి వెంకటేశ్వరరావు, ఏ లక్ష్మీ శైలజ, సహాయ కార్యదర్శులుగా కైలే ఏసుదాసు, బి మరియదాసు లను ఎన్నుకోవడం జరిగింది. భూ యజమాని సంతకం నిబంధన తొలగించి నూతన చట్టం తీసుకురావాలని, కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ ఇవ్వాలని, కౌలు రైతులందరికి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని, కౌలు కార్డుతో సంబంధం లేకుండా ఈక్రాప్ నమోదు చేయాలని, క్రాప్ ఇన్సూరెన్స్ ,పంట నష్ట పరిహారాలు కౌలు రైతులకే ఇవ్వాలని, తదితర తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించడమైనది.

## కారు బోల్తాపడి ఒకరి మృతి



ఉయ్యూరు, ఏప్రిల్ 13 (మనం న్యూస్)ః వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి బోల్తాపడిన ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన సోమవారం వేకువజామున జరిగింది. ఉయ్యూరు పట్టణ పోలీసుల వివ రాల ప్రకారం ముదినేపల్లి మండలం కానుకొల్లుకు చెందిన పెద్దింటి సూర్యప్రకాశరా వు(60) మరో 7మంది కుటుంబసభ్యులతో కలిసి కారులో హైదరాబాద్లో ఓశుభకార్య క్రమానికి వెళ్లి తిరిగివస్తుండగా సోమవారం తెల్లవారు జామున ఉయ్యూరుపట్టణ పరిధి జియో పెట్రోల్ బంకు సమీపాన హైవే పై కారు అదుపుతప్పి పక్కన పడిఉన్న విద్యుత్ స్తంబాలపైకి ఎక్కి తిరగబడింది. ఈప్రమాదంలో సూర్యప్రకాశరావు అక్కడికక్క డే మృతిచెందగా కారునడుపుతున్న వి రాంబాబు, కారులో ఉన్న బి కీర్తన, బింధుమా ధురి, కె దుర్గాభవాని, కె లలిత శివాని, వి మానస్విత, వి మనస్విని గాయ పడ్డారు. ప్రమాదంలో కీర్తన, బిందుమాధురి తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని విజయవాడ ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. సూర్యప్రకాశరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉ య్యూరు ప్రభుత్వవైద్యశాలకు తరలించి కేసునమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై లోకేశ్వరి తెలిపారు.

## చిన్నారుల మానసిక అభివృద్ధి పై తల్లులు అవగాహన పెంపొందించుకోవాలి



ఉయ్యూరు, ఏప్రిల్ 13 (మనం న్యూస్)ః మూడు సంవత్సరాల లోపు చిన్నారుల్లో మెదడు అభివృద్ధి చెందే దశ లో తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ బేబీ సరోజినీ అన్నారు. మండలంలోని కాటూరు అంగన్వాడీ కేంద్రంలో సోమువారం ఐసిడిఎస్ వంద రోజుల ప్రణాళికలో భాగంగా 8వ రోజు 3 సంవత్సరాల లోపు చిన్నారుల్లో మెదడు అభివృద్ధి ప్రారంభ దశ అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. సందర్భంగా సూపర్వైజర్ బేబీ సరోజిని మాట్లాడుతూ చిన్నారుల తల్లులను, పిల్లలను ప్రోత్సహించడం వలన వారి మానసిక అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. 0-3 సంవత్సరాల మధ్య చిన్నారుల్లో మెదడు అభివృద్ధి 85% జరుగుతుందనీ, తరచూ పిల్లలతో ముచ్చటించడం, చిన్న చిన్న ఆటలు ఆడించడం, సంగీతం. నృత్యం పట్ల ఆసక్తిని గుర్తించడం. పిల్లలను గమనించి నేర్పించడం, ఇతరులలో కలిసి ఆడుకోవడం అనేవి చేయాలన్నారు.

0-6 నెలల చిన్నారులతో ఎక్కువగా కుటుంబ సభ్యులు ముచ్చటించడం, వారి కళ్ళల్లోకి చూసి మాట్లాడడం సైగలు చేయడం ద్వారా చిన్నారుల్లో అభివృద్ధి పునాది పెరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ చిన్నారుల అభివృద్ధికి బంగారు బాట వేసేందుకు దోహదపడుతుందనీ, ఆ విధంగా కుటుంబ సభ్యులు అవగాహనతో ఉండాలి అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు, తల్లులు పాల్గొన్నారు.

## కాగిత కొండ త్వరగా కోలుకోవాలి

▶▶ మాజీ ఎమ్మెల్సీ వై వి బి

ఉయ్యూరు ఏప్రియల్ 13 (మనం న్యూస్)ః ఇటీవల అనారోగ్యానికి గురై విజయవాడలోని రమేష్ హాస్పటల్లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న కాగిత కొండాని హాస్పిటల్కు వెళ్లి పరామర్శించిన రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కాగిత కొండ తీవ్ర అస్వస్థతకు లోనై ఇబ్బంది పడుతున్నాడని ఆయన సతీమణి తనకు ఫోన్ చేసి చెప్పగానే వెంటనే రమేష్ హాస్పిటల్ డాక్టర్ రమేష్ తో ఫోన్లో మాట్లాడి తగిన మెరుగైన వైద్యం అందించవలసిందిగా చెప్పానని, వెంటనే డాక్టర్లు స్పెషల్ ట్రీట్మెంట్ అందిస్తూ ఎప్పటికప్పుడు కొండ ఆరోగ్యం పై అబ్జర్వేషన్ చేస్తున్నారని తెలిపారు. నేను, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కలిసి ముఖ్యమంత్రిసహాయ నిధి నుంచి పూర్తి ఆర్థిక సహాయం అందే విధంగా చూస్తామని , తెలుగుదేశం పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని రాజేంద్రప్రసాద్ కొండ సతీమణి కి హామీ ఇచ్చారు. ఈ పరామర్శలో తెదేపా సగర సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, మరియు డాక్టర్లు , హాస్పిటల్ అధికారులు పాల్గొన్నారు.



## నేడు విజయవాడలో అంబేడ్కర్ 135వ జయంతి రాష్ట్ర స్థాయి వేడుకలు

▶▶ సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు బి. లావణ్య వేణి

విజయవాడ, ఏప్రిల్,13,(మనం న్యూస్)ః భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేడ్కర్ 135 వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏప్రిల్ 14, 2026 మంగళవారం ఉదయం 11.30 గంటలకు విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళా క్షేత్రంలో రాష్ట్ర స్థాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు బి. లావణ్య వేణి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తోపాటు ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధి కారులు పాల్గొని డా. అంబేడ్కర్ కి ఘన నివాళులు అర్పించనున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో కూడా అంబేడ్కర్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు బి. లావణ్య వేణి ఆ ప్రకటనలో తెలియజేశారు.

## సెలవ రోజుల్లోనూ పనిచేయనున్న జిఎంసి పన్ను చెల్లింపు క్యాష్ కౌంటర్లు నగర కమిషనర్



గుంటూరు నగర పాలక సంస్థ మనం న్యూస్ ప్రతినిధిః సెలవు రోజుల్లోను పనిచేయనున్నజిఎంసి పన్ను చెల్లింపు క్యాష్ కౌంటర్లు కమిషనర్ మయూర్ అశోక్ ఆస్తి, ఇతర పన్నులు చెల్లించుటకు వీలుగా, మంగళవారం శెలవు రోజైనప్పటికీ కూడా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం,సర్కిల్ కార్యాలయాల్లో పన్నుచెల్లింపు కేంద్రాలు ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు యధావిధిగా పనిచేస్తాయని,పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర ప్రజలు ఆస్తి, ఖాళీ స్థల పన్నులు మరియు నీటి పన్నులు పూర్తిగా చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. మంగళవారం సెలవు రోజైనప్పటికీ జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంలోని క్యాష్ కౌంటర్లలో నగర పాలక సంస్థకు చెల్లించవలసిన పన్ను చెల్లించవచ్చున్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరం పన్ను ఏక మొత్తంగా చెల్లిస్తే అసలులో 5శాతం రాయితీతో, 2025-26 ఆర్థిక సంవత్సరం బకాయి ఏక మొత్తంగా చెల్లిస్తే దాని వడ్డీపై 50శాతం రాయితీతో పన్ను చెల్లించవచ్చని తెలిపారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సాధారణ బదిలీల నేపథ్యంలో డి.జి. కార్యాలయం నందు విధులు నిర్వహిస్తున్న డా.శ్రీ వేధని ఎన్టీఆర్ .జిల్లా పోలీస్ కమిషనరేట్ లోని ట్రాఫిక్ ఏ.సి.పి.గా బదిలీ అయ్యారు ఈ నేపథ్యంలో డా శ్రీ వేధ వారి కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం నందు నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అంధించినారు.

- (విజయవాడ సెంట్రల్,మనం న్యూస్ )

# జలాధారతోనే... భూగర్భ జలాలు పెంపు




▸▸ ప్రణాళికను సిద్ధం చేయాలి

▸▸ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం ఏప్రిల్ 13,(మనం న్యూస్)ః జిల్లాలో జలధార పథకం కింద భూగర్భ జలాల మట్టం పెంపుదలకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జల ధార కార్యాచరణ ప్రణాళిక పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన జలధార పథకం జిల్లాలో భూగర్భ జలాల మట్టం పెంపుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇందుకోసం ఒక కార్యాచరణ ప్రణాళికను వెంటనే రూపొందించాలన్నారు. జిల్లాలోని అన్ని చెరువుల పూడికలను ఉపాధి హామీ పథకం కింద తీసేందుకు మంజూరు ఉత్తర్వులు సిద్ధం చేయాలన్నారు. చిన్న నీటిపారుదల చెరువు కట్టల వెంబడి వీలైనంత ఎక్కువగా రీఛార్జ్ షాఫ్టులను, పర్కులేషన్ ట్యాంకులను ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు నీరు వృధాగా పోకుండా చూడాలన్నారు.అన్ని మురికినీటి (డ్రైనేజీ ) కాలువల్లో అడ్డంకులన్నీ తొలగించి సిమెంట్ కాంక్రీట్ నిర్మాణంతో పనులు చేపట్టాలన్నారు. ఎక్కడ కూడా నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలన్నారు. ఇందుకోసం రెవెన్యూ, పోలీసు, జలవనరుల శాఖ అధికారులు, సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. తాడిగడప మున్సిపాలిటీలో కూడా భూగర్భ జలాల మట్టం పెంచుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నందివాడ, పామర్రు తదితర ప్రాంతాల్లో పనిచేయని పిజో మీటర్లను తొలగించి కొత్తవి అమర్చాలన్నారు. అవసరమైనంత నీటిని నిలువ చేసుకునేందుకు వీలుగా అవుట్ ఫాల్ స్లూయిస్ల మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. జలధార పథకం కింద అన్ని భూగర్భ జలాలకు సంబంధించిన పనులు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో డ్వామా పిడి శివప్రసాద్, జలవనరుల శాఖ ఎస్ ఈ గుణకర్, ఈ ఈ లు గంగయ్య, కేసీఈ ఈ ఈ రవికిరణ్, డ్రైనేజీ ఈ ఈ కిరణ్ బాబు, కేఈఈ ఈఈ ఆంజనేయ ప్రసాద్, భూగర్భ జల శాఖ ఏడి బిందు శ్రీ, పలువురు జలవనరుల శాఖ డీఈఈలు, ఏ ఈ లు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మొత్తం 75 ఫిర్యాదులు



విజయవాడ సెంట్రల్, ఏప్రిల్ 13 (మనం న్యూస్)ః ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10.00 నుంచి 13.00 గంటల వరకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ. ఎన్టీఆర్ .జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు. ఆదేశాలు మేరకు డీసీపీఎ.బి.టి.ఎస్. ఉదయారాణి, నిర్వహించారు.బాధితుల నుండి మొత్తం 75 ఫిర్యాదులు స్వీకరించి, ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు తెలుసు కున్నారు. ఫిర్యాదుల వివరాలు: భూ / ఆస్తి వివాదాలు, నగదు లావాదేవీలు - 33, భార్యాభర్తలు, కుటుంబ కలహాలు - 09, వివిధ మోసాలు - 04,మహిళా సంబంధిత నేరాలు - 08, దొంగతనాలు - 03, ఇతర వివిధ సమస్యలు - 18, ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదుల పరిష్కారానికి సహకరించారు.

# అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలి

▸▸ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం ఏప్రిల్ ల్ 13,(మనం న్యూస్)ః ప్రజల నుండి స్వీకరిస్తున్న మీకోసం అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, సర్వ శిక్ష ఏపీసీ కుమిదిని సింగ్, డివిస్పి శ్రీనివాసరావులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక.... మీ కోసం కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఆ ప్రకారం కలెక్టరేట్లో మొత్తం 132 అర్జీలు జిల్లా యంత్రాంగం స్వీకరించింది. అందులో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి: మచిలీపట్నం నగరానికి చెందిన మహమ్మద్ బర్కతుల్లా అర్జీ అందజేస్తూ తన సతీమణి షకీలా పేరు మీద టిడ్కో ఇళ్ల ఫ్లాటు 4 వ అంతస్తులో ఇచ్చారని, ఆమె ఎక్కడానికి దిగడానికి చాలా ఇబ్బంది పడుతున్నట్లు తెలియజేస్తూ కింది అంతస్తులో ఫ్లాటు కేటాయించవలసినదిగా కోరారు. మచిలీపట్నం చిలకలపూడి కి చెందిన కల్లేపల్లి సీతామహాలక్ష్మి తన ఎదురింటి వారు అయిన తిరువూరు లంక రామశాస్త్రి తన ఇంటికి కట్టుకున్న ప్రహరీని జరిపి కడతానని, తన అంతు చూస్తానాని బెదిరిస్తున్నారని, తమ ఇంటి ముందు ఉన్న పోరంబోకు స్థలమును కబ్జా చేయడానికి సిద్ధమవుతున్నాడని ఫిర్యాదు చేస్తూ పోరంబోకు స్థలాన్ని కబ్జా చేయకుండా కాపాడమని, తనను బెదిరించకుండా న్యాయము చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు. గత సంవత్సరంలో సంభవించిన మొంతా తుఫాను నష్టపరిహారాన్ని ఈరోజు వరకు సంబంధిత రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయలేదని, అకాల భారీ వర్షాలు కురిసి వరద నీరు మైనరు, మేజరు మురికి కాలువలలో పూడిక స్తంభించిపోయి పంట పొలాల్లో కి ప్రవహించి ముంపుకు గురవుతున్నాయని, నీటిలో మునగటం వలన పంట నష్టం జరుగుతుందనీ,, ప్రభుత్వంతో మాట్లాడి ఈ ఏప్రిల్, మే నెల ఆఖరి లోపల పూడికలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని , కోడూరు, పాలకాయ తిప్ప ప్రాంతంలోని కరకట్ట వద్ద కొన్ని సంవత్సరాలుగా పనిచేయునటువంటి రెండు స్లూయిస్ లను వెంటనే మరమ్మతులు చేయించి 5 వేల ఎకరాలను ముంపు బారి నుంచి కాపాడాయులని, 22 - ఏ లో షరతులు గల పట్టా భూములు సుమారు 10 వేల ఎకరాలు నిషేధిత జాబితా నుండి తొలగించాలని కోరుతూ కృష్ణా జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, సభ్యులు ఆకుల బసవయ్య, ఉల్లీ శేషగిరిరావు తదితరులు అర్జీ అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షిస్తూ మీకోసం అర్జీలపై కొంతమంది అధికారులు సరైన ఎండార్స్మెంట్ ఇచ్చినప్పటికీ ఆన్లైన్లో ఎంపిక చేసే ఐచ్చికం సరిగా లేకపోవడంతో సమస్య వస్తుందని ఎన్నిసార్లు చెప్పినప్పటికీ వారిలో మార్పు రాకపోవడం సరైనది కాదన్నారు. ఇకనైనా పనితీరు సరి చేసుకోకపోతే షోకాజ్ నోటీస్ జారీ చేస్తామని హెచ్చరించారు. ఈనెల 17వ తేదీన రాష్ట్ర ఎస్. సి.కమిషన్ జిల్లాకు రానుందని రిజర్వేషన్ నియమ నిబంధనలు వారు చర్చిస్తారని కొంతమంది అర్జీలు కూడా ఇచ్చే అవకాశం ఉందని, అధికారులు వారి పరిధిలో ఇదివరకే ఏమైనా సమస్యలు ఉంటే వాటికి సంబంధించి పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని, సంబంధిత నివేదికలు ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారికి వెంటనే పంపించాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను చెత్తరహిత ప్రదేశాలుగా తీర్చిదిద్దాలన్నారు. వాటిల్లో ఇంకుడు గుంతలు, కాంపోస్టు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని మంచినీటి జలాశయాలను 15 రోజులకు ఒకసారి బ్లీచింగ్ తో పరిశుభ్రం చేయాలన్నారు.



సంబంధిత రిజిస్టర్ లో చుట్టుపక్కల నివసించే వారి చేత సంతకం తీసుకోవాలన్నారు. అధికారులు తరచూ తనిఖీలు చేసి రిజిస్టర్ను పరిశీలించాలన్నారు. ఆ విధంగా చేయడం వలన మంచినీరు కలుషితం కాకుండా ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తానన్నారు. ప్రతి ప్రభుత్వ అధికారి వారికి కేటాయించిన విధులను సజావుగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కాకుండా ఇతరత్రా డబ్బు ఎవరైనా అడిగితే వెంటనే 90631 51600 నంబరుకు వాట్సాప్ సందేశం పంపాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచడం రుగుతుందన్నారు.అన్ని మండల ప్రత్యేక అధికారులు వచ్చే శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పర్యవేక్షించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు విద్యాసంస్థలు సందర్శించి అక్కడ కంపోస్ట్ గుంతలు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశారా లేదా గమనించాలన్నారు .అలాగే మంచినీటి పరీక్ష పరికరాలను ఇవ్వడం జరిగిందని వాటిని వాడుతున్నారా లేదా కూడా పరిశీలించాలన్నారు. సమాచార హక్కు చట్టం సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం కానీ సమాధానాలు పంపడం గాని ఆన్లైన్లో చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో మొత్తం 62 ప్రభుత్వ శాఖలకు గాను కొన్ని ప్రభుత్వ శాఖలు మాత్రమే పూర్తిస్థాయిలో ఆన్లైన్లో లాగిన్లు సిద్ధం చేశారన్నారు. మిగిలిన అధికారులు కూడా వెంటనే ప్రత్యేక శ్రద్ధ వహించి లాగిన్లు పూర్తి చేయాలన్నారు.మీకోసం అర్జీలను పరిష్కరించడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన 10 మంది అధికారులను గుర్తించి జిల్లా కలెక్టర్ వారిని అభినందిస్తూ బహుమతులను అందజేశారు. అందులో ఉంగుటూరు, బాపులపాడు, మొవ్వ, ఉయ్యూరు తహసీల్దారులు, వైఎస్ఆర్ తాడిగడప మున్సిపల్ కమిషనర్, ఉంగుటూరు ఎంపీడీవో, గన్నవరం ఎస్డిపిఓ,, అవనిగడ్డ పంచాయతీరాజ్ డీఈఈ, పౌరసరఫరాల సంస్థ డిఎం, పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ సంక్షేమ వసతి గృహాల కోసం మంచినీటి పరీక్ష పరికరాలను జిల్లా ఎస్సీ సంక్షేమ అధికార అధికారి షాహిద్ బాబుకు, డి టి డబ్ల్యూ ధూర్జటి ఫణికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, డ్వామా, డి ఆర్ డి ఏ. పి డి లు శివ ప్రసాద్, హరిహరనాథ్, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు సోమశేఖర్, రమణ రావు డీఎస్ఓ మోహన్ బాబు, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, డిటిడబ్ల్యూ ధూర్జటి ఫణి, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి సురక్షితంగా ప్రయాణించండి

విజయవాడ తూర్పు ఏప్రిల్ 13 (మనం న్యూస్)ః నగరంలో రోడ్డు భద్రతను పెంపొందించడానికి మరియు రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు.ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. షేక్ షిరిన్ బేగం సూచనల మేరకు ఏ.సి.పి. వంశీధర్ గౌడ్ పర్యవేక్షణలో నాల్గవ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కృష్ణ బాబు వారి సిబ్బందితో కలిసి వాహనదారులకు మోటారు వాహన చట్టాలపై, హెల్మెట్ ధరించడంపై ప్రత్యేక అవగాహన నిర్వహించారు. ఎనికేపాడు వద్ద వాహన తనిఖీలను నిర్వహిస్తూ ఆటో డ్రైవర్లకు ప్రయాణికుల భద్రత మరియు రోడ్డు ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ నేపథ్యంలో హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపే వారిపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రతి రెండు చక్రాల వాహనదారుడు తన భద్రతతో పాటు తన కుటుంబ సభ్యుల కోసం కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# కలెక్టర్ కార్యాలయంలో ఉద్రిక్తత



▸▸ అధికారులపై వృద్ధురాలు కారం చల్లి నిరసన

**విజయవాడ, ఏప్రిల్ ,13 ( మనం న్యూస్ ):** నందిగామ మండలం అనాసాగరం గ్రామంకు చెందిన తులసి అనే వృద్ధురాలు సోమవారం విజయవాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ సమావేశంలో ఆందోళనకు దిగింది. తన కుటుంబానికి చెందిన వ్యవసాయ భూమిని నేషనల్ హైవే విస్తరణలో తీసుకున్నప్పటికీ ఇప్పటివరకు సరైన పరిహారం చెల్లించలేదని ఆమె ఆరోపించింది.ఈ నేపథ్యంలో, పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా స్పందన లేకపోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన తులసి, సమావేశం జరుగుతున్న సమయంలో అకస్మాత్తుగా అధికారులపై కారం చల్లి నిరసన వ్యక్తం చేసింది. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సిబ్బంది వెంటనే స్పందించి వృద్ధురాలిని అదుపులోకి తీసుకుని బయటకు పంపించారు. ఈ ఘటనలో ఎవరికి పెద్దగా గాయాలు కాలేదని సమాచారం. వృద్ధురాలు మాట్లాడుతూ, మూడేళ్లుగా తిరుగుతున్నా న్యాయం జరగడం లేదు. మా పొలం తీసుకుని డబ్బులు ఇవ్వలేదు అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై అధికారులు స్పందిస్తూ, విషయం పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.


# మచిలీపట్నంలో మాజీ మంత్రి ఇంటి దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్



**మచిలీపట్నం ,ఏప్రిల్ 13 (మనం న్యూస్):** 11 కేసుల్లో నిందితుడిగా ఉన్న అంతర్రాష్ట్ర నేరస్తుడు దొడ్లోజి బాబు అలియాస్ రవిబాబును అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి సుమారు రూ.15 లక్షల విలువైన వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు లారీ క్లీనర్గా పనిచేస్తూ చెడు వ్యసనాలకు బానిసై, సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో దొంగతనాలకు పాల్పడుతున్నాడని పోలీసులు తెలిపారు. గుడివాడ టూ టౌన్ పరిధిలోని ఆంజనేయపేటలో నివసించే మాజీ మంత్రి కటారి ఈశ్వర్ కుమార్ ఇంట్లో ఈ ఏడాది మార్చి 14న జరిగిన దొంగతనం పై ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటన స్థలంలో ఎటువంటి ఆధారాలు లభించకపోయినప్పటికీ, సాంకేతిక ఆధారాలు మరియు మానవ మేధస్సుతో గుడివాడ టూ టౌన్ పోలీసులు నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు ఛేదనలో పాల్గొన్న పోలీసు బృందాన్ని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అభినందించారు. ఈ కేసులో నిందితుడితో పాటు అతనికి సహకరించిన మరో ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకుని రిమాండ్కు పంపినట్లు పోలీసులు వెల్లడించారు.

# వైభవంగా కొండపల్లి శ్రీ షిరిడి సాయి బాబా మొదటి వార్షికోత్సవం

▸▸ ప్రత్యేక పూజలో పాల్గొన్న రంగా కుమార్తె ఆశా కిరణ్



**కొండపల్లి, ఏప్రిల్ 13, మనం న్యూస్:** కొండపల్లి బి.కాలనీలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరం మొదటి వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం వార్షికోత్సవ వేడుకలలో ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం మరియు వంగవీటి మోహన రంగా కుమార్తె ఆశా కిరణ్, అల్తాఫ్ బాబా తో కలిసి పాల్గొన్నారు. గుడి కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. సాయిబాబా వద్ద ప్రత్యేక పూజలు, హారతి లో పాల్గొని బాబా ఆశీస్సులు పొందారు. అనంతరం గుడి ధర్మకర్త పామర్తి రాంబాబు వారికి బాబా వారి కండువా, చిత్రపటం లో ఘనంగా సత్కరించి ఆశీర్వచనం ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆశా కిరణ్, కోగంటి సత్యం, అల్తాఫ్ బాబా సంయుక్తంగా ప్రారంభించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బాబా వారి ఆశీస్సులతో సర్వమానవాళికి. మంచి జరగాలని, ప్రజలందరూ సోదర భావంతో మెలగాలని ఆకాంక్షించారు.

# అనిశ్చితి నుంచి స్థిరత్వం వైపు ప్రయాణిస్తున్న ఆంధ్రరాష్ట్రం

▸▸ టీడీపీ నాయకులు గద్దె క్రాంతి కుమార్



**విజయవాడ తూర్పు ఏప్రిల్ 13 (మనం న్యూస్):** గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలనలో మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి రాష్ట్ర ఐక్యతను దెబ్బతీశారని, ఫలితంగా పెట్టుబడిదారుల్లో అనిశ్చితి పెరిగి, పరిశ్రమలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోయారని, కూటమి పాలనలో రాష్ట్రం అనిశ్చితి నుంచి స్థిరత్వం వైపు ప్రయాణిస్తుందని టీడీపీ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. సోమవారం 19వ డివిజన్ గ్రీన్లాండ్స్ హోటల్ ఏరియాలో గద్దె క్రాంతి కుమార్ పర్యటించి, స్వయం ఉపాధి నిమిత్తం సగుర్తి పార్వతీ అనే మహిళకు రూ. 25 వేలు విలువచేసే బడ్డీ కొట్టను సొంత నిధులు తో అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సంక్షేమం పేరుతో ఆర్థిక క్రమశిక్షణను విస్మరించి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని విషయంలో రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా, వారి నమ్మకాన్ని ద్రోహం చేశారని ఆరోపించారు. రాజధాని నిర్మాణాన్ని నిలిపివేయడం వల్ల రాష్ట్ర అభివృద్ధి గణనీయంగా వెనుకబడిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, అధిక అప్పుల భారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, నిరుద్యోగం పెరిగిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో పారదర్శకత లేకపోవడం, అవినీతి పెరగడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని అన్నారు. రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఒక్కొక్కటి చక్కబెట్టుకుంటూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రాన్ని స్థిరత్వం మరియు అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతున్నారను విశ్వాసం వ్యక్తం చేశారు. మౌలిక వసతులు, పరిశ్రమలు, పెట్టుబడుల ఆకర్షణలో వేగం పెంచుతూ ఆంధ్రప్రదేశ్ను పురోగతిపథంలో నడిపించేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం రానున్న రోజుల్లో కూడా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే అరాచక శక్తులను ప్రజలే తిరస్కరించాలని, అభివృద్ధికి తోడ్పడే నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని గద్దె క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు. డివిజన్ అధ్యక్షులు భాగం సాయి ప్రసాద్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అండగా నిలుస్తున్నారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు ఆర్థిక భరోసా కల్పించేలా బడ్డీ కొట్ట అందజేసిన గద్దె రామమోహన్, గద్దె క్రాంతి కుమార్ లకు డివిజన్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు భాగం సాయి ప్రసాద్, ఎస్. ఫిరోజ్, ఎం.డి ఖలీల్, కంచెర్ల శ్రీను, ధూపాటి శాంతకుమారి, షేక్.సిరాజ్, దున్నా ఏసురత్నం, పరిపోగు విజయ్, పిడతల కోటి, బచ్చలకుర అజయ్, పటాన్ హయత్ ఖాన్, నామాల జ్యోతి, డి.కోటి, జహీర్, ఇంతియాజ్, నాగమణి, రజిని, తురకా శ్యాం, దూరు రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# మహిళా సాధికారితకు చారిత్రాత్మక అడుగు



▸▸ నారీ శక్తి వందన్ బిల్లుకు దేశవ్యాప్తంగా మద్దతు

▸▸ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, ఏప్రిల్ 13 (మనం ప్రతినిధి):** భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో మహిళా బిల్లుపై నారీ శక్తి వందన్ పేరుతో పత్రికా విలేఖరుల సమావేశం ఘనంగా జరిగింది.గుంటూరు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శనక్కాయల రాధా మాధవ్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.భారత పార్లమెంట్లో 16, 17, 18 తేదీల్లో జరగబోయే సమావేశాలు దేశ చరిత్రలో కీలక ఘట్టంగా నిలవనున్నాయని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మహిళా బిల్లును ప్రవేశపెట్టబోతున్న ఈ సమయం ప్రతి భారతీయుడికి గర్వకారణమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.దేశ జనాభాలో సగం మహిళలే ఉన్న నేపథ్యంలో, అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం వెనుకబడి ఉండటం సమంజసం కాదని స్పష్టం చేశారు.మహిళా సాధికారిత దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసిస్తూ,ఈ బిల్లుకు దేశవ్యాప్తంగా అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తున్నదని,ఈ బిల్లు ఆమోదం పొందితే అది దేశ ప్రజలకు దీపావళి,సంక్రాంతి పండుగల మాదిరిగా ఆనందాన్ని కలిగించే ఘట్టమవుతుందని అన్నారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ గారు మహిళల రాజకీయ ప్రాతినిధ్యానికి బాటలు వేసిన మహానేత అని గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా ఆయన చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు మహిళల కోసం 50% రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా మరింత ప్రోత్సాహం అందించారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మహిళా పక్షపాత నాయకుడిగా నిలిచారని,కేంద్రంలో మహిళలకు ఉన్నత స్థానాలు ఇవ్వడం,ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వంటి నేతలకు బాధ్యతలు అప్పగించడం, వివిధ మహిళా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం ఆయన నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు.మహిళలు రాజకీయాల్లోకి వస్తే వారు సమర్థవంతంగా నాయకత్వం వహించగలరా అనే అనుమానాలకు సమాధానంగా, భారత చరిత్రలో ఎన్నో మహిళలు రాజ్యాలను విజయవంతంగా పాలించిన ఉదాహరణలు ఉన్నాయని చెప్పారు. మహిళలు ఒక కుటుంబాన్ని విజయవంతంగా నడిపినట్లే రాష్ట్రం, దేశాన్ని కూడా సమర్థంగా నడిపించగలరని నమ్మకం వ్యక్తం చేశారు.తాను రాజకీయాల్లోకి రావడానికి ముందుగా అనుభవం లేకపోయినా,ఒక గృహిణిగా ప్రారంభమైన తన ప్రయాణం నేడు ప్రజాసేవలో కొనసాగుతోందని తెలిపారు. నాయకత్వానికి లింగభేదం ఉండదని, సామర్థ్యం ఉంటే ఎవరికైనా అవకాశాలు లభించాలన్నారు. ఈ 33% రిజర్వేషన్ బిల్లును అందరూ స్వాగతించాలని, మహిళలు రాజకీయాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించిన రాధా మాధవ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు ,శానకాయల అరుణ, రమాదేవి.తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.



# విజయవాడలో తమ మొదటి మోటోప్లెక్స్ డీలర్షిప్‌ను ప్రారంభించిన పియాజియో వెహికల్స్



**గాంధీనగర్ ఏప్రిల్ 13 మనం న్యూస్ :** ఐకానిక్ వెస్పా, స్పోర్టీ ఏప్రిలియా శ్రేణి స్కూటర్లు , మోట్సకిళ్లకు ప్రసిద్ధి చెందిన ఇటాలియన్ ఆటో దిగ్గజం పియాజియో గ్రూప్ యొక్క పూర్తి అనుబంధ సంస్థ అయిన పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్లోని విజయవాడలో తమ మొదటి మోటోప్లెక్స్ డీలర్షిప్పు ప్రారంభించినట్లు వెల్లడించింది. వెస్పా, ఏప్రిలియా, మోటో గూజీ బ్రాండ్ల పూర్తి శ్రేణి ఉత్పత్తులతో పాటు ప్రత్యేకమైన మర్చండైజ్, సీబీయూలను కొత్తగా ప్రారంభించబడిన మోటోప్లెక్స్, త్రిశూల్ ఆటో హబ్ ప్రదర్శించి, విక్రయిస్తుంది. ఈ ప్రారంభోత్సవానికి పియాజియో ఇండియా నాయకత్వంతో పాటు, త్రిశూల్ ఆటో హబ్కు చెందిన రవితేజ చానుమోలు మరియు సుజయ్ పి హాజరయ్యారు. విశాలమైన ఈ డీలర్షిప్లో 1,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక షోరూమ్, ఆయా బ్రాండ్ల ఇటాలియన్ వారసత్వాన్ని ప్రతిబింబించే ప్రీమియం కస్టమర్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడిన 1,323 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక ప్రత్యేక సర్వీస్ వర్క్షాప్ కూడా వుంది. పియాజియో ఇండియా టూ-వీలర్ డొమెస్టిక్ బిజినెస్ ఈవీపీ అజయ్ రఘువంశీ ఈ ప్రారంభోత్సవం గురించి మాట్లాడుతూ త్రిశూల్ ఆటో హబ్ ద్వారా, వెస్పా, ఏప్రిలియా , మోటో గూజీలతో ప్రపంచ స్థాయి అనుభవాన్ని అందించి, విజయవాడలోని కస్టమర్లతో మా బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి సంతోషిస్తున్నాము. విజయవాడ నుండి లభించే స్పందన ఎప్పుడూ అద్భుతంగా ఉంటుంది. త్రిశూల్ ఆటో హబ్తో కొత్త కస్టమర్లను స్వాగతించడానికి, వారికి అద్భుతమైన అనుభవాన్ని అందించడానికి మేమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాము అని అన్నారు. త్రిశూల్ ఆటో హబ్ మేనేజింగ్ పార్టనర్ రవితేజ చానుమోలు మాట్లాడుతూ ఈ ఆటో హబ్ ప్రారంభంతో విజయవాడలోని ప్రీమియం టూ-వీలర్ విభాగంలోకి ప్రవేశిస్తున్నాము. ఈ నగరంతో పాటుగా చుట్టుపక్కల ప్రాంతాలలో ఆకర్షణీయమైన, అధిక నాణ్యత గల టూ-వీలర్ల కోసం చూస్తున్న వినియోగదారుల ఆకాంక్షలను తీర్చటంతో పాటుగా ప్రీమియం కొనుగోలు , యాజమాన్య అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. త్రిశూల్ ఆటో హబ్ మేనేజింగ్ పార్టనర్ సుజయ్.పి మాట్లాడుతూ, పనితీరు, డిజైన్, రైడింగ్ అనుభవానికి విలువనిచ్చే వినియోగదారులు, మోట్సకిల్ ప్రియుల కోసం త్రిశూల్ ఆటో హబ్ రూపొందించబడింది. ఈ ప్రారంభోత్సవం ద్వారా విజయవాడలో ఒక బలమైన రైడింగ్ కమ్యూనిటీని నిర్మించడానికి ఆసక్తిగా ఉన్నామన్నారు.

# చిరు వ్యాపారికి అండగా ఎమ్మెల్యే బొండా



**సిద్ధార్థ - పి 4 పథకం ద్వారా టిఫిన్ బండి అందజేత**

**విజయవాడ సెంట్రల్, ఏప్రిల్ 13 (మనం న్యూస్):** సోమవారం సింగ్నగర్లోని సెంట్రల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 59వ డివిజన్ సింగ్నగర్ కృష్ణ హోటల్ సెంటర్లో నివాస ముంటున్న బస్సు వరప్రసాద్ కి ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు , తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ మార్గదర్శకత్వంలో, పి 4 పథకం ద్వారా రూ.30,000 విలువచేసే టిఫిన్ బండిని అందజేశారు.బస్సు వరప్రసాద్ చాలా కాలంగా డైలీ టిఫిన్ బండిని అద్దెకు తీసుకుని కుటుంబ జీవనోపాధి కొనసాగిస్తున్నారు. అయితే అద్దె చెల్లింపుల భారం, రోజువారీ ఖర్చులు, ఆదాయం సరిపోకపోవడం వంటి కారణాలతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో తమ పరిస్థితిని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుకి వివరించి, అద్దె బండిపై వ్యాపారం చేయడం వలన నష్టాలు వస్తున్నాయని, తమకు స్వంతంగా ఒక టిఫిన్ బండి అందజేస్తే కుటుంబాన్ని గౌరవంగా పోషించుకునే అవకాశం కలుగుతుందని వినతిపత్రం సమర్పించారు.లబ్ధిదారుని ఆవేదనను మనస్ఫూర్తిగా ఆలకించిన ఎమ్మెల్యే బొండా ఉమా వెంటనే స్పందించి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ సహకారంతో పి 4 పథకం ద్వారా టిఫిన్ బండి మంజూరు చేయించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆ టిఫిన్ బండిని లబ్ధిదారునికి అందజేసి, అతని కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలో పేద, మధ్యతరగతి, చిరు వ్యాపారులు మరియు కష్టపడి జీవనం సాగించే కుటుంబాలకు అండగా నిలబడటమే తమ లక్ష్యమని తెలిపారు. పి 4 పథకం ద్వారా తమ కుమారులు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ ఎంతోమంది అవసరమైన వారికి సహాయం అందిస్తున్నారని, ముఖ్యంగా స్వయం ఉపాధిపై ఆధారపడిన కుటుంబాలకు తోపుడుబండ్లు, టిఫిన్ బండ్లు, చిన్న వ్యాపార సామాగ్రి అందిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం పెంచుతున్నారని చెప్పారు. ఇప్పటివరకు సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో 200కు పైగా తోపుడుబండ్లు, టిఫిన్ బండ్లు మరియు చిరు వ్యాపార సాధనాలు లబ్ధిదారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఇవి కేవలం సహాయం మాత్రమే కాకుండా, ఎన్నో కుటుంబాలకు ఆదాయ వనరుగా మారి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు.తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ పేదల పక్షాన నిలిచే పార్టీ అని, అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉండటం తమ బాధ్యతగా భావిస్తున్నామని బొండా ఉమా పేర్కొన్నారు. ఒక కుటుంబం నిలబడితే సమాజం బలపడుతుంది అనే ఆలోచనతోనే ఇలాంటి సహాయ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు.ఈ సహాయం అందుకున్న బస్సు వరప్రసాద్ , తమ కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే స్పందించి టిఫిన్ బండిని అందజేసిన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కి, యువ నాయకులు బొండా సిద్ధార్థ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు, ఈ బండి తమ కుటుంబానికి పెద్ద అండగా నిలుస్తుందని, ఇకపై మరింత కష్టపడి స్వయం ఉపాధితో జీవనం సాగిస్తానని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో :- టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, డివిజన్ అధ్యక్షులు బంగారు నాయుడు, బీసీ సెల్ జిల్లా నాయకులు మరక శ్రీనివాస్ యాదవ్, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ కార్యదర్శి ఎస్.కె గౌసియా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, అభిమానులు మరియు లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మంగళగిరి జాతీయ రహదారిపై టెన్షన్ టెన్షన్



**మంగళగిరి, ఏప్రిల్ 13, మనం న్యూస్:** బీసీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్ చేపట్టిన ఆమరణ దీక్షాప్రాంగణం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. గత 3రోజులుగా రామచంద్రయాదవ్ దీక్షచేపట్టినప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో పాటు రామచంద్రయాదవ్ ఆరోగ్యం క్షీణిస్తున్న క్రమంలో కార్యకర్తలు పలు బీసీ నేతలు హైవే పై నిరసన తెలిపారు. నేషనల్ హైవే పై వాహనాలు నిలుపుదల చేసి.. అక్కడ పడిఉన్న చెట్లకు నిప్పు పెట్టారు. దీంతో రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.

# ఉద్రిక్తంగా మారిన 'బీసీ ధర్మదీక్ష



- **దీక్షాశిబిరం వద్ద రెచ్చగొట్టే చర్యలతో జాతీయ రహదారి దిగ్బంధం**
- **రామచంద్రయాదవ్ ఆరోగ్యం విషమం**
- **గుంటూరు-విజయవాడ హైవేపై భారీగా స్తంభించిన ట్రాఫిక్**

**మంగళగిరి ఏప్రిల్ 13, మనం న్యూస్ :** బీసీల హక్కుల సాధన కోసం బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ చేపట్టిన 'బీసీ ధర్మదీక్ష' మూడో రోజు తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మూడు రోజులుగా నిరాహారంగా ఉన్న ఆయన ఆరోగ్యం విషమిస్తోందని వైద్యులు ప్రకటించడంతో ఇప్పటికే ఆందోళనతో ఉన్న బీసీవై శ్రేణులను, కొందరు వ్యక్తులు రెచ్చగొట్టడంతో పరిస్థితి ఒక్కసారిగా అదుపుతప్పింది. సోమవారం సాయంత్రం, దీక్షా శిబిరం వద్దకు చేరుకున్న కొంతమంది శాంతియుతంగా ఉన్న బీసీవై పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తూ హల్చల్ సృష్టించారు. తమ నాయకుడు ప్రాణాలకు తెగించి దీక్ష చేస్తుంటే, ఇలా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటంతో బీసీవై శ్రేణులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యాయి. ప్రభుత్వ నిర్లక్ష్యానికి, టీడీపీ నేతల దురుసు ప్రవర్తనకు నిరసనగా వందలాది మంది కార్యకర్తలు ఒక్కసారిగా మంగళగిరి వద్ద గుంటూరు-విజయవాడ జాతీయ రహదారిపైకి దూసుకొచ్చి, దిగ్బంధించారు.

# కన్నులపండువగా కార్యసిద్ధి దాసాంజనేయ స్వామి వారి ఆలయ పునఃప్రతిష్ఠ

## స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

**జి.కొండూరు, ఏప్రిల్, 13, ( మనం న్యూస్ ):** మండల కేంద్రమైన జి.కొండూరులో కొలువుదీరిన కార్యసిద్ధి శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవం సోమవారం కన్నులపండువగా జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. సోమవారం ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ధ్వజస్తంభం వద్ద నవధాన్యాలు సమర్పించారు. ఆలయం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆంజనేయస్వామి వారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీలో చేరిన విద్యార్థి యువజన నేతలు



విజయవాడ తూర్పు ఏప్రిల్ 13 (మనం న్యూస్): భారతీయజనతాపార్టీ ఎన్టీఆర్ జిల్లా సోమవారం పెద్ద ఎత్తున యువత భారతీయ జనతాపార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి చేస్తున్న అభివృద్ధి , అందిస్తున్న సంక్షేమ పథకాలు , నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న జాబ్ క్యాలెండర్ లు , కల్పిస్తున్న ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు పట్ల ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరుతున్నామన్నారు. కృష్ణలంక , రాణి గారితోట ప్రాంతానికి చెందిన పలువురు యువకులకు పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, రాష్ట్ర యువమోర్చా అధ్యక్షుడు సునీల్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల గోవిందు ,జిల్లా యువమోర్చా అధ్యక్షుడు గౌటిక శివకృష్ణారెడ్డి, సాయి, చాణిక్య, జ్యోతిర్మయి, గాయత్రి, లు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి వచ్చిన వారిలో హర్షిత్ రెడ్డి, వినయ్ సుభాష్, మేగనాధ్ చౌదరి, రిషికేష్ నాయుడు, చరణ్ తదితరులు ఉన్నారు.

### ఏపీ స్టేట్ టీఎంసీ కాటన్ ఫ్యాక్టరీస్

## ప్రమాణస్వీకార మహోత్సవం



గుంటూరు ఏప్రిల్ 13 (మనం న్యూస్ ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫ్యాక్టరీస్ కాటన్ (ఖీఇ) కాన్సారియం ప్రెస్సింగ్ జిన్నింగ్ ఫ్యాక్టరీస్ జనరల్ బాడీ ప్రమాణస్వీకార మహోత్సవం, గుంటూరులోని ఎస్.వి.న్ కాలనీ కనక మేడల ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రమాణస్వీకార ప్రతినిధిగా ఛాంబర్ అఫ్ కామర్స్ ప్రెసిడెంట్ ఎల్చురి వెంకటేశర్లు నిర్వహించారు. ప్రెసిడెంట్ గా ఉప్పుటూరి సాంబశివరావు వైస్ ప్రెసిడెంట్స్ గా కొమ్మాలపాటి శ్రీనివాసరావు ( కె.స్.ర్ ), జి కె స్ ప్రకాష్ రెడ్డి, జాయిన్ట్ సెక్రటరీగా-1- నల్లూరి గౌరీశంకర్ మరో జాయిన్ట్ సెక్రెటరీగా నేరెళ్ల ఏడుకొండలు ట్రెజరర్ గా గుండా సాంబశివరావు ఈసీ నంబర్స్ గా కోట శ్రీనివాసరావు దగ్గుబాటి రాఘవయ్య బి.శ్రీనివాసరావులు రాయలసీమ ప్రతినిధులుగా వెంకట రామిరెడ్డి దశరధ రామిరెడ్డి మురహరి రెడ్డి కుబేరనాధ్ గార్లు ప్రమాణం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వేత్త లు కోట మల్లయ్య జయసుబ్బారావు కొమ్మాలపాటి గోపాలకృష్ణ ప్రగతి వెంకటేశ్వరావు డి.సుబ్బారావు(బుల్లెట్) దేవర శెట్టి మోహనరావు. కొల్లి పర అప్పారావు.సీతా రెడ్డి డాక్టర్ కోటేశ్వరరావు. బోసురెడ్డి. బ్రహ్మయ్య కొర్రపాటి రాము. సూర్యదేవర వెంకటేశ్వరావు. బండారు సాంబశివరావు.గోరంట్ల పున్నయ్య. కే వి నారాయణ వై.కిషోర్.మారుతీ లక్ష్మి ప్రెస్ శ్రీనివాస్ ప్రసాద్. ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నఫ్యాక్టరీస్ డైరక్ట్ ర్ లు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### చనిపోయిన కార్మికుల పిల్లలకు

## ఉద్యోగావకాశం కలిపించాలి




గుంటూరు ఏప్రిల్ 13 (మనం న్యూస్ ప్రతినిధి): గుంటూరు నగరపాలక సంస్థ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు కమిషనర్ మయూరి అశోక్ జ్చీట గారిని కలిసి కార్మికుల సమస్యల ను మున్సిపల్ యూనియన్ నాయకులు తెలియజేయడమైనది అనంతరం యూనియన్ నాయకులు కోట మాల్యాద్రి మాల్యాద్రి మాట్లాడుతూ నగరపాలక సంస్థలో ఆప్కాసు నందు పనిచేస్తూ అనేకమంది కార్మికులు చనిపోవడం జరిగిందని వారి పిల్లలకు ఉద్యోగావకాశం కల్పించాలని అలాగే కార్మికులకు ఒకటో తారీకు న జీతాలు చెల్లించాలని అలాగే దూర ప్రాంతాలకు కార్మికులను బదిలీ చేయడం వలన కార్మికులు ఇబ్బంది పడుతున్నారని కోరిన వారిని వారి నివాస ప్రాంతాలకుదగ్గరగా బదిలీ చేయాలని పర్మినెంట్ కార్మికులకు బకయి ఉన్న సభ్యులు చెప్పులు బట్టలు కుట్టు కూలి టవల్స్ కొబ్బరి నూనెలను వెంటనే ఇవ్వాలని తెలుపగా స్పందించిన కమిషనర్ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వీరాంజనేయులు తిరుమల ఉపాధ్యక్షులు మిర్యాల కోటేశ్వరరావు చల్ల మరియదాసు సద్గుణ రావు లక్ష్మీ ఏసమ్మ మరియమ్మ వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుయువత కమిటీ ప్రమాణ స్వీకారం

- గుంటూరు పశ్చిమలో తెలుగుయువతకు నూతన దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు ఏప్రిల్ 13( మనం న్యూస్ ప్రతినిధి): గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుయువత కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ముందుగా నియోజకవర్గంలో తెలుగుయువత ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ. నారా లోకేష్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత యువతకు, చదువుకున్న వారికి ప్రత్యేక ప్రాధాన్యం లభించిందని పేర్కొన్నారు. అందుకే నియోజకవర్గంలో మొదటగా యువత కమిటీతోనే ప్రమాణ స్వీకారం చేపట్టామని తెలిపారు. యువత అంటే కేవలం శక్తి మాత్రమే కాదని, యుక్తి మరియు ఓర్పు కూడా కలగలిపి ఉండాలని ఆమె స్పష్టం చేశారు. సమస్యలను ప్రశ్నించడం మాత్రమే కాకుండా వాటికి పరిష్కారం చూపే బాధ్యత కూడా యువతపై ఉందన్నారు. ప్రస్తుతం యువతలో చాలా మంది గంజాయి,మద్యం,పేకాట వంటి వ్యసనాలకు లోనవుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు 10% మాత్రమే ఉన్న ఈ సమస్య,ఇప్పుడు 60% వరకు పెరిగిందని పేర్కొంటూ, యువతను సరైన మార్గంలో నడిపే బాధ్యత తెలుగుదేశం పార్టీ యువతపై ఉందని తెలిపారు.యువతను చదువు, ఉద్యోగాలు, భవిష్యత్ లక్ష్యాల వైపు దారి మళ్లించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను మరింత పెంచేలా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సింహాద్రి కనకాచారి, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, శ్రీవల్లి, ముత్తినేని రాజేష్, మేళం సైదయ్య,ముత్తినేని శివలీల, గుర్రం ప్రసాద్,గంటా మౌళిక, పరుచూరి సంజీవరావు,వజ్జా రామకృష్ణ, తిరువీధి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుయువత కమిటీ: అధ్యక్షుడు: జనత్ షేక్. ఉపాధ్యక్షులు: గోపీ కృష్ణ, శ్రీనివాస్ గుడిబోయిన, గల్లా జానకి రామ్, ప్రధాన కార్యదర్శి: మగులూరి అశోక్ చౌదరి, కార్యనిర్వాహక కార్యదర్శులు: పిండిరాల కృష్ణ, హమీద్ షేక్, వానపల్లి ప్రదీప్, అడప హేమంత్ కుమార్, అదిరాల ఉదయ్ కిరణ్, కార్యదర్శులు: గోపీ కృష్ణ, జొన్నకూటి శ్రీను, వేణుగోపాల్ రెడ్డి, వికె పవన్ కుమార్, నాగరాజు కరుమూరి, అధికారిక ప్రతినిధులు: అశోక్ కుమార్.ఎన్, షేక్ బాషా, సోషల్ మీడియా:దొర బాబు.

# వారసత్వ సంపదను భావితరాలకు అందించాలి



- పెద్ద పండగలా కొండపల్లి బొమ్మల మేళా
- ఈ నెల 18 నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు
- ఏటా నిర్వహణకు ప్రత్యేక ప్రణాళికతో ముందడుగు
- మన ఘన సంస్కృతీసంప్రదాయాలను పరిరక్షించే గొప్ప ప్రయత్నం
- వారసత్వ సంపదను భావితరాలకు విలువైన బహుమతిగా అందించే చొరవ
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ రూరల్,ఏప్రిల్,13,(మనం న్యూస్): ఎన్టీఆర్ జిల్లా సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే కొండపల్లి బొమ్మల మేళా ఈ నెల 18 నుంచి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఈ మేళాను ప్రతి సంవత్సరం నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని ఆయన వెల్లడించారు. కలెక్టర్ లక్ష్మీశ సోమవారం కొండపల్లి బొమ్మల ఎక్స్పీరియన్స్ సెంటర్లో కొండపల్లి బొమ్మల మేళాపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపల్లి బొమ్మలు రాష్ట్రానికి మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంప్రదాయ కళలలో ఒకటని.. ప్రపంచ వారసత్వ దినోత్సవం అయిన ఈ నెల 18వ తేదీ నుంచి మూడు రోజుల పాటు కొండపల్లి బొమ్మల మేళాను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మన కొండపల్లి బొమ్మను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు, మన భావితరాలకు హస్తకళా వైభవాన్ని విలువైన బహుమతిగా అందించేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక కళాకారులకు ఈ మేళా ద్వారా అన్ని విధాలా చేయూత లభిస్తుందని పేర్కొన్నారు. మేళా సందర్భంగా వివిధ రకాల కొండపల్లి బొమ్మల ప్రదర్శనలు, అమ్మకాలు, కళాకారులతో ప్రత్యక్ష పరస్పర చర్యలు, మేధోమేధన చర్చలు వంటివి ఉంటాయన్నారు. బ్రాండింగ్, కొత్త డిజైన్లు, ఆన్లైన్ మార్కెటింగ్ వంటి వాటిపైనా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేళా మన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచి, సంస్క ృతి పరిరక్షణలో ఒక మైలురాయిగా నిలుస్తుందని.. ఈ మూడు రోజులు కొండపల్లి ప్రజలు సరికొత్త ఉత్సాహంతో పండగ వాతావరణంతో కార్యక్రమాల్లో భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంటింటా కొండపల్లి బొమ్మల పండగను జరుపుకోవాలని కోరారు. వారసత్వ సంస్క ృతి, ఆధునిక జెన్ జెడ్, పండగలు, సుస్థిర అభివృద్ధి తదితర అంశాలపై మార్చి 8న కొండపల్లి బొమ్మల పోటీ నిర్వహించడం జరిగిందని.. ఇందులోని విజేతలకు కొండపల్లి బొమ్మల మేళా కార్యక్రమం సందర్భంగా రూ. లక్ష విలువైన బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం.. కొండపల్లి ఆరట్స్ అండ్ క్రాఫట్స్ సొసైటీ భాగస్వామ్యంతో ఈ మేళాను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎ.శిల్ప, కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఆర్టీఐహెచ్ విజయవాడ సీఈవో జి.కృష్ణన్, జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్, వివిధ శాఖల అధికారులు, కొండపల్లి ఆరట్స్ అండ్ క్రాఫట్స్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకే జీవితం అర్పించిన పోరాట యోధులు కామ్రేడ్ గోగినేని



**గుంటూరు ఏప్రిల్ 13 (మనం న్యూస్ ప్రతినిధి):** అమరజీవి కామ్రేడ్ గోగినేని సూర్యం గారి 24వ వర్ధంతి సభ సిపిఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గుంటూరు నగర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ గుంటూరు నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ అధ్యక్షత వహించారు. సభకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, సిపిఐ గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి గోగినేని సూర్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.సభ ప్రారంభానికి ముందు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు నగర కార్యదర్శి చెవుల పున్నయ్య విప్లవ గేయాలు ఆలపించి సభకు హాజరైన వారిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు.ఈ సందర్భంగా జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ గోగినేని సూర్యం గారు గుంటూరు నగరంలో కార్మికులు, పేదలు, సామాన్య ప్రజల హక్కుల కోసం అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. నగర అభివృద్ధి, ప్రజాసంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సూర్యం గారి ఆశయాలను కొనసాగించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. అలాగే కోట మాల్యాద్రి మాట్లాడుతూ గోగినేని సూర్యం గారు పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు, ఆయన నిబద్ధత, త్యాగం ప్రతి కార్యకర్తకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగితేనే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సూర్యం గారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గుంటూరు నగర కమిటీ సభ్యులు నూతలపాటి చిన్న, జి. సురేష్ బాబు,చల్ల మరియదాసు, బి. వెంకటేశ్వర రెడ్డి,జంగాల చైతన్య నగర సమితి సభ్యులు జగన్నాథం, ఆకిటి రామచంద్రుడు, త్రినాథ్, రాగం చంద్రమౌళి,చల్ల ఆకాష్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



### ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని వినతి

**మంగళగిరి ఏప్రిల్ 13, మనం న్యూస్:** మొక్కజొన్న, జొన్న, పెసర, మినుము, సెనగ తదితర పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని కోరుతూ సోమవారం రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళగిరి డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా పంటలకు మద్దతు ధర ప్రకటించి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామని ప్రకటించడం జరిగిందని విన్నవించారు. ఎక్కడ మొక్కజొన్న తదితర పంటలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని తెలిపారు. మరోవైపు కేంద్ర మద్దతు ధర లేని తిథి ఉందని విన్నవించారు. ఈ నేపథ్యంలో మొక్కజొన్నకు మద్దతు ధర 2400 రూపాయలు ఉండగా ప్రైవేట్ వ్యాపారులకు 1600 రూపాయల నుండి 1700 రూపాయలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కౌలు రైతులు, రైతులు, అధిక వడ్డీలకు అప్పుచేసి అనేక ఇబ్బందులు పడి పంటలు పండించి అప్పుల పాలు అవుతున్నారని విన్నవించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు జె వి రాఘవులు, రైతు సంఘం మంగళగిరి మండల కార్యదర్శి వల్లూరి భారతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు బి కోటేశ్వరి, సిఐటియు పట్టణ కన్వీనర్ ఎం బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు యు దుర్గారావు, కే గోపాల్ రెడ్డి, జి రామారావు, జి అజయ్ కుమార్, కే ఝాన్సీ, సింహాద్రి నిర్మల పాల్గొన్నారు.

## నగరంలో రెండు సెంట్ల ఇళ్ళు, ఇళ్ళ పట్టాలు, రిజిస్ట్రేషన్లు, టిడ్కో ఇళ్ళు, సంక్షేమ పథకాలు అమలుకై సిఐటియు, ఐద్వా, పౌర సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన




**విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 13( మనం న్యూస్):** ఎన్నికలలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, తమ సమస్యలు పరిష్కరించాలని వేల సంఖ్యలో దరఖాస్తులతో ఆందోళనలో పాల్గొన్న ప్రజలు.పెద్ద సంఖ్యలో తరలివచ్చిన జనంతో కలెక్టరేట్ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది, ఆందోళనకారుల నినాదాలతో దద్దరిల్లింది, మహిళలు.. చంటి పిల్లలతో సైతం ఆందోళనలో పాల్గొన్నారు, ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారుప్రజల వద్ద నుండి అర్జీలు తీసుకున్న అధికారులు, కలెక్టర్ లక్ష్మీశ వినతిపత్రం అందించిన నాయకత్వం.డిఆర్ఓ లక్ష్మీ నరసింహ ధర్నా వద్దకు వచ్చి ప్రజల వినతి పత్రాలు స్వీకరించి, విచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారుకార్యక్రమంలో పాల్గొని సిహెచ్.బాబూరావు, దోనేపూడి కాశీనాథ్, కే .శ్రీదేవి మాట్లాడుతూ.గత ప్రభుత్వంలో వైసిపి ఇళ్ళు ఇస్తామని కాగితాలు ఇచ్చారు, 35వేలు డబ్బులు కట్టించుకున్నారు. ఇళ్లు ఇవ్వకుండానే కాలం గడిపారు. కేంద్రంలో 12యేళ్ళుగా బిజెపినే అధికారంలో ఉంది. కానీ ఇప్పటి వరకు పేదల ఇళ్ళ సమస్య పరిష్కరించలేదు.టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు గొప్పలు చెప్పారు. ఒక సెంటు కాదు రెండు సెంట్లలో ఇళ్ళు నగరంలోనే ఇస్తామని నమ్మించారు. రెండేళ్ళు పూర్తవుతున్నా ఇప్పటి వరకు ఒక్కరికి కూడా రెండు సెంట్ల ఇళ్ళు ఇవ్వలేదు. కేవలం అప్లికేషన్లతో మాత్రమే కాదు, పోరాట రూపంలోనూ సమస్య పరిష్కరించేంత వరకు నిలబడతాం.పేదలందరినీ కూడగడతాం. ఇళ్ళ స్థలాలు ఇచ్చేంతవరకు పోరాడుతాం.కార్పొరేట్ సంస్థలకు, అదానీ, అంబానీలకు వందల ఎకరాలను రాత్రికి రాత్రే ఎకరం రూపాయికే ఇస్తున్నారు. నగరంలో డిస్నీ ల్యాండ్లో 57 ఎకరాల ఖాళీ స్థలం ఉంది. ఇతర శాఖల భూముల్లో పేదలకు ఇళ్ళు ఇవ్వాలి. ప్రభుత్వ భూములను ప్రజా ప్రతినిధులు కబ్జాలు చేసుకుంటున్నారు, కోట్లు సంపాదిస్తున్నారు. పేద వాళ్ళకు మాత్రం నిలువ నీడ లేకుండా ఉంది.ముఖ్యమంత్రి టిడిపి కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి స్కీం పెడుతున్నాను అంటున్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, కార్పొరేట్లు కోట్లు సంపాదించుకోవాలి, కానీ ప్రజలు మాత్రం పనులు లేక, ఉండడానికి ,ఇళ్ళు లేక రోడ్డున పడుతున్నా పట్టించుకోరా ఇందుకోసమేనా ప్రజలు మీకు ఓట్లు వేసింది.కష్టం చేసుకుని, రూపాయి దాచుకుని కొండల మీద, కృష్ణా నది ఒడ్డున పేదలు ఇళ్ళు నిర్మించుకున్నారు. వాటికి రిజిస్ట్రేషన్ పట్టాలు లేవు. అత్యావసర సమయంలో ఉపయోగపడటం లేదు. బ్యాంక్లు కనీసం రుణాలు కూడా ఇవ్వడం లేదు. ప్రభుత్వం ఇళ్ళు నిర్మించుకోవడానికి సహాయం చేయలేదు. కనీసం ఉన్న ఇళ్ళకు పట్టాలు కూడా ఇచ్చేందుకు వెనుకాడుతుంది.కృష్ణా నది ఒడ్డున, కొండలపైన, కాలువ కట్టలపైన ఇళ్ళు ఉండకూడదు అంటున్నారు. పేదల ఇళ్ళు నగర అభివృద్ధికి అడ్డు వచ్చాయా? కాలువ కట్టలపై కార్పొరేట్ సంస్థల హొటల్స్, సినిమా హాళ్ళు, పోలీస్ స్టేషన్లు, పెద్ద పెద్ద భవంతులు కట్టుకోవచ్చు, కానీ పేదవాడి ఇళ్ళకు పట్టాలు మాత్రం ఇవ్వడం కుదరదు అంటున్నారు. ఆర్టిసి స్థలంలో లులూ మాల్ కట్టడానికి ప్రభుత్వం స్థలం ఇచ్చి అనుమతులు కూడా ఇచ్చింది. అది కాలువకట్ట మీద లేదా? ప్రభుత్వ స్థలాలను ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని ప్రజలు చేసిన పోరాటం వలన ఆగింది. అదేవిధంగా నగరంలో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాలను ప్రజలకు ఉపయోగించాలి.కొండ ప్రాంతం, కృష్ణా కరకట్ట వంటి ప్రాంతాల్లో నివసించే వారి ఇళ్ళలో పిల్లలు, వృద్ధులు వేసవి తీవ్రతకు మగ్గిపోతున్నారు. ఇంటి పై కప్పు మార్పిడికి అవకాశం ఇచ్చి, అందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం చేయాలి.టిడ్కో ఇళ్ళ లబ్ధిదారుల నుండి ఎనిమిది సంవత్సరాల క్రితం ఇదే టిడిపి ప్రభుత్వం డబ్బులు కట్టించుకుంది. ఎనిమిది సంవత్సరాలైనా ఇప్పటికీ డబ్బు కట్టించుకున్న వారందరికీ ఇళ్ళు ఇవ్వలేదు. డబ్బు కట్టిన వారికి ఒకవైపు వడ్డీ భారం, మరో వైపు అద్దెల భారం పడుతుంది. డబ్బు కట్టించుకున్న వారందరికీ బ్యాంక్ రుణాలు మాఫీ చేసి ఉచితంగా టిడ్కో ఇళ్ళు ఇవ్వాలి.దాదాపు 50 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇళ్ళకు ఇప్పటికీ రిజిస్ట్రేషన్ లేదు. అభ్యంతరం లేని ఇళ్ళకు రిజిస్ట్రేషన్ చేస్తాం అర్జీలు పెట్టుకోమన్నారు. డిసెంబర్ అయిపోయింది మరలా పొడిగించాం అంటున్నారు. ఇప్పటికే అర్జీలు పెట్టుకున్న వారికి వెంటనే రిజిస్ట్రేషన్లు చేయడం ప్రారంభించాలి.సంక్షేమ పథకాలు అందిరికీ ఇస్తామన్నారు. ఫించన్ 4వేలకు పెంచడం కాదు. అర్హులైన వారందరికీ ఫించన్లు ఇవ్వాలి. ఆడబిడ్డలకు 1500రూ. ఎప్పటికి ఇస్తారు. నిరుద్యోగ భృతి ఏమయ్యింది? గ్యాస్ బండలు ఉచితమన్నారు. అరకొరగా మాత్రమే అందాయి. ఎమ్మెల్యేలకు మాత్రం లక్ష రూపాయలు ఫించన్లు కానీ పేదవాడికి 4వేలు ఫించన్ సక్రమంగా ఇవ్వలేకపోతున్నారు.మున్సిపల్ కార్మికులు, కాంట్రాక్టు, స్కీము వర్కర్లను ఉద్యోగులుగా చూపించి వారికి రావాల్సిన సంక్షేమ పథకాలను ఆపివేసారు. వారి పనికి తగ్గ వేతనాలు ఇవ్వకుండా బిరుదులతో సరిపెడుతున్నారు. మున్సిపల్, స్కీం,కాంట్రాక్ట్ కార్మికులకు సంక్షేమ పథకాలు అందచేయాలి. కార్మికులందరికీ నగరంలోని ఖాళీ ఇళ్ళను కేటాయించాలి.ముఠా, ఆటో, హాకర్స్, బిల్డింగ్ ,షాపు వంటి అనేక మంది కార్మికులు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు. వీరిలో 80శాతం మందికి ఇళ్ళు లేవు. సంపాదన తగ్గిపోయి అద్దెలు భారంగా మారాయి. ఇళ్ళు లేని కార్మికులందరికీ ఇళ్ళు ఇవ్వాలి.ఈ పోరాటం కేవలం అర్జీలతో ఆగిపోదు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని నాయకులకు సరియైన రీతిలో బుద్ధిచెబుదాం. ప్రభుత్వం ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు ఇవ్వలేకపోతే నగరంలో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాలను స్వాధీనం చేసుకుని ఇళ్ళు వేసుకుని ఉంటారు. పేదల కొరకు కంటి ఖాళీగా ఉన్న ఇళ్లను లబ్ధిదారులే స్వాధీనం చేసుకుంటారు, వారికి అండగా ఉంటాం అధికార కూటమి మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమవుతోంది ఇళ్ల కొరకు సామాన్యులు పోరాటానికి సిద్ధమవుతున్నారు ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు కె.శ్రీదేవి, నగర ప్రజా సంఘాల నాయకులు బోయి సత్యబాబు, బి.రమణారావు, పి.కృష్ణ, సిఐటియు నాయకులు దుర్గారావు, నారాయణ, నాగేశ్వరరావు, ఐద్వా నాయకులు కె.సరోజ, జి.ఆదిలక్ష్మీ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**విజయవాడ సెంటర్ ఏప్రిల్ 13 (మనం న్యూస్):** పిడబ్ల్యూ గ్రౌండ్స్లో అంబేద్కర్ స్మృతి వనం వద్ద ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు - బహుమతుల ప్రదానం సోమవారం పిడబ్ల్యూ గ్రౌండ్స్లోని అంబేద్కర్ స్మృతి వనం వద్ద డా. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహా న్యాయ శిల్పం ప్రాంగణంలో ఆయన 135వ జయంతి వేడుకలను ఒక రోజు ముందుగానే ప్రభుత్వ విప్, సెంట్రల్ బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆహ్వాన కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల రాజేష్, తెలుగు యువత అధ్యక్షులు బెజ్జం జైపాల్, మద్దాల చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. సభ అనంతరం వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సవాధ్యక్షులు ప్రభుత్వ విప్, సెంట్రల్ బొండా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథులు : మాజీ మంత్రి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి జవహర్ శామ్యూల్ , తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్దార్థ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్తపల్లి జవహర్ శామ్యూల్ మాట్లాడుతూ:- సెంట్రల్ నియోజకవర్గంలో అంబేద్కర్ భావజాలంతో అనేకమంది నాయకులను తీర్చిదిద్దిన ఘనత ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కే చెందుతుందని తెలిపారు. దళితుల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానాయకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నేటి రోజుల్లో ముందుకు తీసుకెళ్తూ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభివృద్ధికి ఎమ్మెల్యే బొండా ఉమా విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ:- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించడం ఉద్దేశ్యం గురించి వివరించారు. అలాంటి మహానుభావులను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ ఆశయాల మేరకు సమానత్వాన్ని సాధించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, ఎస్సీ కార్పొరేషన్, స్కాలర్షిప్లు, హాస్టల్ సదుపాయాల ద్వారా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో :- టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, సెంట్రల్ నియోజకవర్గ అబ్జర్వర్ దేవతోటి నాగరాజు, మాజీ కార్పొరేటర్లు నెలిబండ్ల బాలస్వామి, కొంగితల లక్ష్మీపతి, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ సింగం వెంకన్న, రాష్ట్ర జౌళిశాఖ డైరెక్టర్ దయాల శిరీష గాంధీ, కొట్టేటి హనుమంతరావు, ముద్దాల రుక్మిణి, పిరియా జగదాంబ, పైడి తులసి తదితరులు పాల్గొన్నారు.

# సుజనా చౌదరి కార్యాలయంలో వీల్ చైర్ అందచేత



విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 13( మనం న్యూస్)ః భవానీపురం 44 వ డివిజన్ కు చెందిన షైలే నూర్జహా బేగం ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి అంగ వైకల్యం వచ్చింది. ఆమె ఎక్కడకు వెళ్లాలన్నా ఇబ్బందులు పడుతోంది. ఆమె కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ను సంప్రదించారు. ఆయన విషయాన్ని సుజనా చౌదరి ద్రిష్టికి తీసుకెళ్లారు. ఆమెకు సోమవారం సుజనా చౌదరి సహకారంతో బాధితురాలి కుటుంబ సభ్యులకు వీల్ చైర్ అందచేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, డివిజన్ టీడీపీ నాయకులు దాసరి బుజ్జి ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్ . సుజనా మిత్ర కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం

- గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



గుంటూరు ఏప్రిల్ 13 (మనం న్యూస్ ప్రతినిధి)ః గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయంలోని [illegible] భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార సమావేశం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ , ఇతర జిల్లా పోలీస్ ఉన్నతాధికారులతో కలసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు మరియు వినతిపత్రాలను జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు నేరుగా అందజేశారు.ముఖ్యంగా కుటుంబ కలహాలు,ఆర్థిక మోసాలు, సైబర్ నేరాలు మరియు ఇతర వివిధ అంశాలకు సంబంధించిన 178 ఫిర్యాదులు స్వీకరించబడినవి.ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశించారు. ప్రజల సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించడం పోలీస్ శాఖ ముఖ్య బాధ్యత అని తెలిపారు.అలాగే, ఫిర్యాదుదారులకు వివిధ మోసాల పట్ల చట్టపరమైన అవగాహన కల్పిస్తూ, అవసరమైన సూచనలు ఇచ్చారు.ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ సమస్యలను పోలీసులకు తెలియజేయాలని సూచించారు.నూతన [illegible] భవనంలో ప్రజలు సౌకర్యవంతంగా, గౌరవ ప్రదంగా తమ ఫిర్యాదులు పోలీస్ అధికారులకు విన్నవించేందుకు తగిన వాతావరణాన్ని కల్పించారు.ఈ ఏర్పాట్ల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్స్) కె శ్రీమతి సుప్రజ , మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి , వెస్ట్ సబ్ డివిజన్ ఇంచార్జి డిఎస్పీ బెల్లం శ్రీనివాసరావు,ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్ , [illegible] సీఐ బిలాలుద్దీన్ , ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చౌకబారు విమర్శలు కాదు..
# మంచికి సహకరించండి

- మోతీలాల్ నగరవాసులకు తోడుగా నిలుస్తాం
- వైసీపీ నేతలకు ఎమ్మెల్యే నసీర్ హితవు
- రూ.2 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

(గుంటూరు ఏప్రిల్ 13 మనం న్యూస్ ప్రతినిధి)ః గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా తోడుగా నిలుస్తున్నాంమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం స్థానిక కాకుమానువారి తోటలో రూ.2 కోట్లతో సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు వైసీపీ నాయకులు చేతనైతే సహకరించాలని, చౌకబారు విమర్శలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.గత పది సంవత్సరాల కాలం అధికారంలో ఉన్న నాయకులు గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని సర్వనాశనం చేసి ఇప్పుడు వాళ్ళ వారసులను తీసుకొచ్చారని తెలిపారు. మోతిలాల్ నగర వాసులు వద్దకు పది మందిని తీసుకెళ్లి రాజకీయాలు చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.గుంటూరు నగరానికి సంబంధించి మురుగు నీటి పారుదల సమస్య పరిష్కారానికి రైల్వే డ్రెయినేజీ నిర్మాణం తప్పనిసరని తెలిపారు. రెండు దశాబ్దాలకుపైగా నివాసం ఉంటున్న మోతిలాల్ నగర్ లో ఇళ్ల తొలగింపు అనివార్యమైన నేపథ్యంలో వారితో మొదటి రోజునే వెళ్లి మాట్లాడానని చెప్పారు.వారికి ప్రత్యామ్నాయంగా చోడవరంలో 106 గృహాలను సిద్ధం పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

వీరికి రవాణా, నిత్యావసర సరుకులు వంటి సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.ఎట్టి పరిస్థితుల్లోనూ మోతిలాల్ నగర్ వాసులకు న్యాయం జరిగే వరకూ తోడుగా నిలుస్తానని మరోసారి స్పష్టం చేశారు. దీంతోపాటు కబేళాలో కమ్యూనిటీ భవన నిర్మాణం, వెల్ఫేర్ సెంటర్లో క్రీడా ప్రాంగణం ఏర్పాటు వంటి అభివృద్ధి పనులకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. శారద కాలనీ మెయిన్ రోడ్డు, రత్నపురి కాలనీ నుంచి బొంగరాల బీడు వరకు సీసీ రోడ్లు,డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు.



# అమాయక ప్రజలను మోసగించి డబ్బులను దొంగిలించిన కేసులలో నిందితునికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం

విజయవాడ సెంటర్ ఏప్రిల్ 13 (మనం న్యూస్)ః ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధి లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వస్త్రాలత కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ఎస్.బి.ఐ ఏ.టి.ఎం నందు జరిగిన ఘటన, ఇదే విధంగా మరో రెండు ప్రదేశాలలో రెండు ఘటనలు. సి ఆర్ నెంబర్ .84 /2018ఖ/ఖి 420,379 ఐపీసీ , సి ఆర్ నెంబర్.133 /2018ఖ/ఖి 420,379 ఐపీసీ అఫ్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మరియు సి ఆర్ నెంబర్ .624 /2018ఖ/ఖి 420 ఐపీసీ అఫ్ భవానీపురం పోలీస్ స్టేషన్ కేసులలో నింధితుడైన విజయవాడ ఇబ్రహీంపట్నం ఏ.కాలని గ్రామానికి చెందిన పుసులురు సురేష్ బాబు (45 సం.) పై నేరం ఋజువైనందున ది. చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ బెజవాడ. రాధా రాణి నిందితునికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష మరియు రూ.2,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. నిందితుడు విజయవాడ ఇబ్రహీంపట్నం ఏ.కాలని గ్రామానికి చెందిన పుసులురు సురేష్ బాబు ఏ.టి.ఎం.ల వద్ద డబ్బులు తీసుకునేవాడిలాగా ఉంటూ ఏ.టి.ఎం ల వద్దకు వచ్చిన అమాయక ప్రజల ఏ.టి.ఎం.కార్డులను మార్చి వాటిల్లోని నగదును కొట్టేస్తుంటాడు.ఈ క్రమంలో వన్ టౌన్ భవానీపురం పోలీస్ స్టేషన్ల పరిధిలో ముగ్గురు వ్యక్తులు ఏ.టి.ఎం.లలో డబ్బులు తీసుకోవడానికి రాగా వారిని ఏమార్చి వారి ఏ.టి.ఎం కార్డులను మార్చి వారి డబ్బులను కొట్టేసాడు.ఈ దర్యాప్తులో బాగంగా నింధితుడు పుసులురు సురేష్ బాబు ను ది.24.01.2019 తేదీన అరెస్ట్ చేసి న్యాయస్థానం నందు హాజరుపరిచిన పోలీసులు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. శివ ప్రసాద్ , సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ పి.జగదీశ్వరరావు , ప్రస్తుత వన్ టౌన్ ఇన్స్పెక్టర్ గుణారామ్ , భవానీపురం ఇన్స్పెక్టర్ శ్రీ ఉమా మహేశ్వర రావు మరియు సి. ఎం. ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 16 మంది సాక్షులను విచారించడం జరిగింది.

# సుజనా చౌదరి కార్యాలయంలో ఎల్వోసీలు అందజేసిన కార్యాలయం కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్




విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 13 (మనం న్యూస్)ః భవానీపురం కు చెందిన బోడుబోయిన గురవయ్య ఊపిరితిత్తులకు సంబందించిన వ్యాధితో బాధపడుతున్నాడు. అతనికి మెరుగైన వైద్యం అందించేందుకు 4,87,000/- రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. అదే విధంగా 49 వడివిజన్ కు చెందిన చిన్నం పద్మశ్రీ గుండె సంబందింత వ్యాధితో బాధపడుతుండటంతో సర్జరీ చేయాలని 5,13,000/-రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు వీరి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ను సంప్రదించారు. ఆయన ఎమ్మెల్యే సుజనా చౌదరి ద్రుష్టికి తీసుకెళ్లారు. వీరిరువురికీ వైద్య సహాయం కోసం ఆర్థిక సాయం చేయాలంటూ సుజనా చౌదరి సీయం సహాయనిధికి లేఖ రాశారు. వీటికి సంబందించిన ఎల్వోసీ పత్రాలను సోమవారం భవానీ పురంలోని సుజనా చౌదరి కార్యాలయంలో అందచేశారు. బాధితుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా చౌదరి కి క్రుతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, 43డివిజన్ టీడీపీ అద్యక్షులు మోర బోయిన రాంబాబు -, 43 వడివిజన్ జనసేన ప్రెసిడెంట్ బొల్లేపల్లి కోటేశ్వరరావు , టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, మాజీ కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్, మైలవరపు దుర్గారావు , 47వ డివిజన్ జనసేన ప్రెసిడెంట్ వేంపల్లి గౌరీ శంకర్ , బిజెపి మైనారిటీ మోర్చా నాయకులు షేక్ కరిముల్లా , సుజనా మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# బోడె ధర్మదీక్షభగ్నానికి యత్నం



**▸▸ గుంటూరు-విజయవాడ హైవేపై భారీగా స్తంభించిన ట్రాఫిక్**

**మంగళగిరి, ఏప్రిల్ 13 (మనం న్యూస్ )** బీసీల హక్కుల సాధన కోసం బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ చేపట్టిన 'బీసీ ధర్మదీక్ష' మూడో రోజు తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మూడు రోజులుగా నిరాహారంగా ఉన్న ఆయన ఆరోగ్యం విషమిస్తోందని వైద్యులు ప్రకటించడంతో ఇప్పటికే ఆందోళనతో ఉన్న బీసీవై శ్రేణులను, కొందరు వ్యక్తులు రెచ్చగొట్టడంతో పరిస్థితి ఒక్కసారిగా అదుపుతప్పింది. సోమవారం సాయంత్రం, దీక్షా శిబిరం వద్దకు చేరుకున్న కొంతమంది శాంతియుతంగా ఉన్న బీసీవై పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తూ హల్చల్ సృష్టించారు. తమ నాయకుడు ప్రాణాలకు తెగించి దీక్ష చేస్తుంటే, ఇలా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటంతో బీసీవై శ్రేణులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యాయి. ప్రభుత్వ నిర్లక్ష్యానికి, టీడీపీ నేతల దురుసు ప్రవర్తనకు నిరసనగా వందలాది మంది కార్యకర్తలు ఒక్కసారిగా మంగళగిరి వద్ద గుంటూరు-విజయవాడ జాతీయ రహదారిపైకి దూసుకొచ్చి, దిగ్బంధించారు. దీంతో జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించి, తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అంతకుముందు, ఆరోగ్యం క్షీణిస్తున్నప్పటికీ దీక్షా శిబిరం నుంచి మాట్లాడిన బోడె రామచంద్రయాదవ్, బీసీల ఐదు న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు దీక్షను విరమించే ప్రసక్తే లేదని పునరుద్ఘాటించారు. దీక్షను భగ్నం చేయాలని ప్రయత్నిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించడం కాదు, స్పష్టమైన పరిష్కారం ప్రకటించేంత వరకు దీక్ష కొనసాగుతుందని తేల్చిచెప్పారు. రామచంద్రయాదవ్ దీక్షకు మద్దతుగా, వంగవీటి మోహనరంగా కుమార్తె ఆశా వంగవీటి, ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఐఏఎస్ అధికారి విజయకుమార్, ముస్లిం సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముక్తర్ అలీ, మాజీ హిస్టరీ బోర్డు డైరెక్టర్ వాజీద్ ఖాన్, శాలివాహన సంఘం స్టేట్ ప్రెసిడెంట్ ఇలాపురం శ్రీనివాస్, బీసీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎన్.వి. రావు తదితరులు దీక్షా శిబిరానికి విచ్చేసి బోడె రామచంద్రయాదవ్కు సంఘీభావం తెలిపారు.

# ఎల్ఎన్ గోల్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గాజుల శ్రీనివాసరావుకు ఆత్మీయ సత్కారం



**మంగళగిరి, ఏప్రిల్ 13, మనం న్యూస్:** రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రోత్సాహంతో ఏర్పాటైన ఎల్ఎన్ గోల్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా స్వర్ణకార వృత్తిదారుల సంక్షేమం, అభ్యున్నతి కోసం తన వంతు కృషిచేస్తూ.. అలాగే మంగళగిరి రోటరీ క్లబ్ లోనూ క్రియాశీలకంగా ఉంటూ రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఎన్నికైన గాజుల శ్రీనివాసరావును సొసైటీ తరఫున ఘనంగా సత్కరించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం షరాఫ్ బజారులోని ఎల్ ఎన్ గోల్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ కార్యాయంలో సొసైటీ అధ్యక్షుడు గుంటి నాగరాజు అధ్యక్షతన జరిగిన గాజుల శ్రీనివాసరావు అభినందన కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పడవల మహేష్, సొసైటీ అధికార ప్రతినిధి, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున, సొసైటీ డైరెక్టర్లు, శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు చెల్లూరి వీర వెంకట సత్యనారాయణ, చెరుకు పూర్ణచంద్రరావు, నందం ఆదినారాయణ, గుండా గణపతి, జొన్నాదుల బాలకృష్ణ, అందే మురళీమోహన్, ఉడతా కోటేశ్వరరావు తదితరులు గాజుల శ్రీనివాసరావును ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# యోగాతో ఆరోగ్యం మీ చేతుల్లో..

**▸▸ ప్రతి రోజూ ప్రతి ఇంటా ఒక గంట యోగాసనాలు**

**▸▸ శారీరక, మానసిక ఆరోగ్యానికీ మంచి మార్గం**

**▸▸ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**పి.మీరాహుస్సేన్ ఖాన్ (విజయవాడ,మనం బ్యూరో.):** శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేసుకునేందుకు వీలుకల్పించే యోగాను ఆధునిక సాంకేతికత సహాయంతో ఇంటి నుంచే ఆచరించేందుకు, ఆనందమయ జీవితాన్ని సొంతం చేసుకునేందుకు ఆన్లైన్ యోగా అద్భుత అవకాశమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. స్థానిక ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలోని అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో అమరావతి యోగా యూట్యూబ్ ఛానల్ ప్రత్యక్ష ప్రసారాలను కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ద్వారా ప్రజల్లో యోగాసాధనపై మంచి అవగాహన ఏర్పడిందని.. ఎంతో మంది యోగాచరణను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకున్నారన్నారు. ఫ్లోటింగ్ యోగాతో పాటు వివిధ కేటగిరీల్లో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రపంచ రికార్డులు సొంతం చేసుకున్నామన్నారు. నగరంలోని బీఆర్టీఎస్ రోడ్డును యోగా స్ట్రీట్గా నామకరణం చేసి నెల రోజుల పాటు రోజుకో థీమ్తో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేసి ప్రజల్ని యోగా దిశగా ప్రోత్సహించినట్లు వివరించారు. అన్నదాతలు, పోలీసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పారిశ్రామికవేత్తలు, ఎన్జీవోలు, ఉద్యోగ సంఘాలు, పారిశుద్ధ్య కార్మికులు, వైద్యులు, అంగన్వాడీ కార్యకర్తలు... ఇలా అన్ని వర్గాలకూ యోగాంధ్రలో భాగస్వామ్యం కల్పించినట్లు తెలిపారు.

## ఆన్లైన్ యోగా మంచిదేగా..

వ్యక్తిగతంగా యోగా సాధన కోసం హాజరుకాలేని వారం కోసం అమరావతి యోగా యూట్యూబ్ ఛానల్లో ప్రత్యక్ష ప్రసారం దోహదం చేస్తుందన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా ఈ ఆన్లైన్ యోగా తరగతుల ఆధారంగా యోగాసనాలు ఆచరించవచ్చని.. తద్వారా ఆరోగ్యకర ఆనందమయ జీవితాన్ని సొంతం చేసుకోవచ్చని పేర్కొన్నారు. మన వారసత్వ సంపద అయిన యోగా ఆచరణ ద్వారా ఎప్పటికప్పుడు కొత్త చైతన్యంతో జీవితంలో ముందడుగు వేయొచ్చన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే యోగాను ఆచరించడం ద్వారా జీవితాంతం ఉత్సాహంగా ఉంటూ లక్ష్యాల సాధన దిశగా పయనిస్తూ విజయాలు సొంతం



చేసుకోవచ్చని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో అమరావతి యోగా అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి.నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ టి.హరికృష్ణ, డి.కాశీవిశ్వనాథ్, ట్రెజరర్ ఎ.లావణ్య కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.ప్రశాంత్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎ.ఎల్లారావు, ఎం.ఈశ్వరరావు, మహిపాల్, యోగా కోచ్ అంకాల సత్యనారాయణ పాల్గొన్నారు.



# దోనేపూడి సాంబశివరావు కుటుంబాన్ని పరామర్శించిన అక్కినేని వనజ



**విజయవాడ తూర్పు ఏప్రిల్ 13 (మనం న్యూస్ ):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ప్రముఖ న్యాయవాది దోనేపూడి సాంబశివరావు కుటుంబాన్ని పరామర్శించి శ్రద్ధాంజలి ఘటించిన సిపిఐ జాతీయ సమితి కార్యవర్గ సభ్యురాలు.అక్కినేని వనజ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దోనేపూడి శంకర్ సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు మందలపు శ్రీనివాసరావు మరియు సాంబశివరావు కుమార్తె రాజీవి అల్లుడు శ్రీ వెంకట నవీన్ ఉన్నారు

# థ్యాంక్స్...మేడమ్

